**విలేకరులు కావలెను**

'వజ్రభారతి' తెలుగు దినపత్రిక లో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో అన్ని జిల్లాలకు, మండలాలకు నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు, మండల విలేకరులు కావలెను.

**98498 39560**



Cell : 98498 39560

RNI.No : APTEL/2021/80994


Dare to Write... Dare to fight

# వజ్రభారతి

vajrabharathi@gmail.com

ఎడిటర్ : పమ్మి ఏడుకొండలు

సామాజిక, రాజకీయ జాతీయ తెలుగు దినపత్రిక



సంపుటి : 5 సంచిక : 121 ఎడిటర్ : పి.ఏడుకొండలు వెల : 2 రూపాయిలు తేది: గురువారం 30 -4-2026 పేజీలు : 10 E-mail:vajrabharathi@gmail.com


## 'విశాఖలో గూగుల్'పై సాయిరెడ్డి కీలక వ్యాఖ్యలు..

- విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటును స్వాగతించిన విజయసాయిరెడ్డి
- ఉద్యోగాల కల్పనపై స్పష్టమైన రోడ్‌మ్యాప్ ప్రకటించాలని ప్రభుత్వానికి సూచన
- రాజకీయ ప్రసంగాల కన్నా ఉపాధి హామీపై మాట్లాడితే బాగుండేదని హితవు
- 99 పైసలకే భూములు ఇచ్చినా, భారీగా ఉపాధి



2లో

## అమ్మాయిలు అదరహో!

- పదో తరగతి పరీక్షల ఫలితాలు విడుదల
- బాలుర కంటే 2.19% అధికంగా ఉత్తీర్ణులైన బాలికలు
- పరీక్షలు రాసిన మొత్తం విద్యార్థులు 5.26 లక్షలు
- ఉత్తీర్ణులైన వారు 4.91 లక్షలు
- ఉత్తీర్ణత శాతం 95.15%
- గతేడాదితో పోలిస్తే 2.37% అధిక ఉత్తీర్ణత





## ఐదింటిలో మేమే గెలుస్తాం!

ఎన్నికల ఫలితాలతో వికసిత్ భారత్ సంకల్పం బలోపేతం

దేశ పురోగతి వేగానికి ఈ ఫలితాలు నూతన శక్తిని ఇస్తాయి

ప్రధాని నరేంద్ర మోదీ ధీమా


వారణాసి/లక్నో: ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ చరిత్రాత్మక విజయం సాధించబోతోందని ప్రధాని మోదీ తేల్చిచెప్పారు. వచ్చే నెల 4న వెలువడే ఫలితాలు వికసిత్ భారత్ సంకల్పాన్ని మరింత బలోపేతం చేస్తాయని, దేశ పురోగతి వేగానికి నూతన శక్తిని ఇస్తాయని అన్నారు. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ, అస్సాం, పుదుచ్చేరి ఎన్నికల్లో బీజేపీ జయకేతనం ఎగురవేయడం తథ్యమని స్పష్టంచేశారు. ప్రధాని బుధవారం ఉత్తరప్రదేశ్‌లో పర్యటించి పలు అభివృద్ధి ప్రాజెక్టులు ప్రారంభించి హర్దోయిలో జరిగిన సభలో ప్రసంగించారు. పశ్చిమ బెంగాల్‌లో ప్రజలు ఈసారి నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకున్నారని, గత ఏడు దశాబ్దాల్లో ఇది కనీసం కలలో కూడా

- మిగతా 2వ పేజీలో

2లో

# బెంగాల్‌లో హోరాహోరీ

## తృణమూల్, బీజేపీ మధ్య గట్టి పోరు




- తమిళనాడులో మళ్లీ డీఎంకేదే అధికారం
- కేరళలో అధికార ఎల్డీఎఫ్‌కు ఎదురుగాలి
- అస్సాం, పుదుచ్చేరి మళ్లీ కమలం సొంతం
- ఎగ్జిట్ పోల్స్ అంచనాలు
- మే 4న ఓట్ల లెక్కింపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29: నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు బుధవారం సాయంత్రం వెలువడ్డాయి. కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన ఎగ్జిట్ పోల్స్ మిశ్రమ, నిర్ణయాత్మక ఫలితాలను అంచనా వేశాయి. తమిళనాడులో డీఎంకే విజయ దుందుభి మోగించి మరోసారి అధికారాన్ని చేపట్టనున్నట్లు అనేక సంస్థలకు చెందిన ఎగ్జిట్ పోల్స్ అంచనా వేయగా పశ్చిమ బెంగాల్‌లో అధికార టీఎంసీ,

2లో

- మిగతా 2వ పేజీలో



## ఏపీలో ఒకవైపు ఎండలు, మరోవైపు వర్షాలు

- ఏపీలో ఎండలు, వర్షాలతో విభిన్న వాతావరణం
- 10 మండలాల్లో తీవ్ర వడగాల్పులు వీస్తాయని హెచ్చరిక
- విశాఖ, అనకాపల్లి సహా పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు
- నెల్లూరు జిల్లాలో అత్యధికంగా 44.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు
- వడదెబ్బ, పిడుగుల బారిన పడకుండా జాగ్రత్తలు అవసరం

## కవితకు 'టీఆర్ఎస్' షాక్.. పార్టీ పేరును రిజిస్టర్ చేయవద్దని ఈసీకి లేఖ!

- ఈసీకి తెలంగాణ రాజ్య సమితి అధ్యక్షుడి లేఖ
- 2023లోనే తెలంగాణ రాజ్య సమితి (టీఆర్ఎస్)ని రిజిస్టర్ చేయించినట్లు వెల్లడి




## రేవంత్ రెడ్డి తాను మారిన మనిషినని చెబుతున్నారన్న కేటీఆర్

- రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు దానవీరశూరకర్ణ, ఎన్నికల తర్వాత కుంభకర్ణ: కేటీఆర్
- ఎన్నికల తర్వాత కుంభకర్ణుడయ్యాడు కాబట్టి ఆయన చెప్పింది నిజమేనని చురక
- ఈ దుర్మార్గపు పాలనను మరొక్క సంవత్సరం తట్టుకోవాలన్న కేటీఆర్

తాను మారిన మనిషినని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెబుతున్నారని, అయితే ఆయన చెప్పినదాంట్లో నిజం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎన్నికలకు ముందు ఆయన దానవీరశూరకర్ణ అయితే, ఎన్నికల తర్వాత

2లో

# టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన నారా లోకేశ్

## లోకేశ్ వర్కింగ్ స్టయిల్ ను అభినందించిన సీఎం చంద్రబాబు

- లోకేశ్‌ను అభినందించి, పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన చంద్రబాబు
- సీనియర్లు, జూనియర్ల కలయికతో నూతన కమిటీల కూర్పు
- ప్రతిపక్షంపై తీవ్ర విమర్శలు, క్రమశిక్షణతో మెలగాలని నేతలకు సూచన
- రాష్ట్ర పునర్నిర్మాణం, సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి సారించామని వెల్లడి

తెలుగుదేశం పార్టీలో నూతనోత్సాహం నింపుతూ, భవిష్యత్ కార్యాచరణకు స్పష్టమైన సంకేతాలిస్తూ పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేశ్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు, లోకేశ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. "శభాష్ లోకేశ్" అంటూ ఆయన పనితీరును కొనియాడారు.



# రేవంత్ రెడ్డి తాను మారిన మనిషినని చెబుతున్నారన్న కేటీఆర్

కుంభకర్ణుడు అయ్యాడని ఎద్దేవా చేశారు. కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీలకు నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు ఆయన పాలమూరు బిడ్డ, ఇప్పుడు కనీసం పాలమూరు ప్రాజెక్టును పట్టించుకోని బిడ్డ అని ఎద్దేవా చేశారు. నాగర్ కర్నూలు, పాలమూరులలోనే రైతులు రోడ్డెక్కి ఆందోళనలు చేస్తుంటే సిగ్గనిపించడం లేదా అని మండిపడ్డారు. విద్యుత్ ఇవ్వడం లేదని, గురుకులాల్లో విద్యార్థులు చనిపోతున్నారని, రైతు బంధు ఖాతాల్లో పడటం లేదని, వీటికి ఆయనకు సిగ్గనిపించడం లేదా అని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నాయకులు తిడుతుంటే తనకు పైశాచిక ఆనందం వస్తుందని రేవంత్ రెడ్డి చెబుతుంటే విడ్డూరంగా ఉందని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తమ గ్రామాలు, మండలాల్లో ఉండే సమస్యలపై పోరాటం చేయాలని సూచించారు. మరో సంవత్సరం తర్వాత రేవంత్ రెడ్డి చెబితే, కూర్చున్న కుక్క కూడా లేవదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ దుర్మార్గపు, అరాచకపు పాలనను మరొక్క సంవత్సరం తట్టుకుంటే, చివరి ఏడాది అంతా ఎన్నికల హడావుడి ఉంటుందని అన్నారు.

# కవితకు 'టీఆర్ఎస్' షాక్..

పార్టీ పేరును రిజిస్టర్ టీఆర్ఎస్ పేరుతో మరో పార్టీని రిజిస్టర్ చేస్తే తనకు నష్టం జరుగుతుందని వెల్లడి తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) పార్టీ అధినేత్రి కవితకు తెలంగాణ రాజ్య సమితి (టీఆర్ఎస్) పార్టీ అధ్యక్షుడు తుపాకుల బాలరంగం షాకిచ్చారు. కేసీఆర్ స్థాపించిన తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)గా మారడంతో బాలరంగం తన పార్టీని 2023లో రిజిస్టర్ చేయించారు. ఈ నేపథ్యంలో కవిత 'టీఆర్ఎస్' పార్టీని రిజిస్టర్ చేయవద్దని, అలా చేస్తే తన పార్టీకి నష్టం జరుగుతుందని ఎన్నికల సంఘానికి లేఖ రాశారు.

తన టీఆర్ఎస్ పార్టీని ఎన్నికల సంఘం 2023లో రిజిస్టర్ చేసినట్లు ఆ లేఖలో పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో గ్యాస్ సిలిండర్ గుర్తుతో పది నియోజకవర్గాల్లో పోటీ చేసినట్లు వెల్లడించారు. సిద్దిపేట జిల్లాకు చెందిన తుపాకుల బాలరంగం 'టీఆర్ఎస్' సంక్షిప్త నామంతో పార్టీని స్థాపించారు. బహుజనులకు రాజ్యాధికారం లక్ష్యంగా పార్టీని స్థాపించారు. కవిత నాలుగు రోజుల క్రితం తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) పేరుతో పార్టీని స్థాపించిన విషయం తెలిసిందే. పాతికేళ్ల క్రితం కేసీఆర్ స్థాపించిన టీఆర్ఎస్ సంక్షిప్త నామం వచ్చేలా ఆమె పార్టీని ప్రకటించారు.

# ఐదింటిలో మేమే గెలుస్తాం!

ఊహించని పరిణామం అని చెప్పారు. ప్రజాస్వామ్య వేడుకలో నేడు ఒక ముఖ్యమైన రోజు అని ఉద్ఘాటించారు. బెంగాల్‌లో మొదటి దశ పోలింగ్‌లో జరిగినట్లుగానే రెండో దశ పోలింగ్‌లో రికార్డు స్థాయిలో ఓటింగ్ జరుగుతోందని మోదీ తెలిపారు. పోలింగ్ బూత్‌ల ముందు ఓటర్లు బారులు తీరిన దృశ్యాలు సోషల్ మీడియాలో విస్తృతంగా కనిపిస్తున్నాయని చెప్పారు. తమ ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకోవాలనే ప్రజల ఉత్సాహాన్ని ఈ ఓటింగ్ ప్రతిబింబిస్తోందని స్పష్టంచేశారు. బెంగాల్‌లో ఈసారి భయానికి తావులేని వాతావరణంలో ప్రజలు ఓటు వేస్తున్నారని పేర్కొన్నారు. ఇది దేశ రాజ్యాంగానికి, ప్రజాస్వామ్య బలోపేతానికి ఒక శక్తివంతమైన చిహ్నమని వ్యాఖ్యానించారు. హక్కుల పట్ల అవగాహన కలిగి, పెద్ద సంఖ్యలో ఓటింగ్‌లో పాల్గొన్న పశ్చిమ బెంగాల్ ప్రజలకు మోదీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఇటీవల బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయే చరిత్రాత్మక, నిర్ణయాత్మక విజయం సాధించిందని మోదీ గుర్తుచేశారు. తాజాగా గుజరాత్ స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ అద్భుత విజయం సొంతం చేసుకుందని తెలిపారు. దాదాపు 85 శాతం మున్సిపాల్టీలు, పంచాయతీలు బీజేపీకే దక్కాయన్నారు. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లోనూ అఖండ విజయం తథ్యమని పునరుద్ఘాటించారు. విపక్ష సమాజ్‌వాదీ పార్టీపై మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మహిళలకు ఆ పార్టీ వ్యతిరేకమని ఆరోపించారు. ఉత్తర ప్రదేశ్ ప్రజలను దూషించే డీఎంకే వంటి పార్టీలతో చేతులు కలిపిందని ధ్వజమెత్తారు. పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ల బిల్లుకు వ్యతిరేకంగా సమాజ్‌వాదీ పార్టీ ఓటు వేసిందని ఆక్షేపించారు. ఉత్తరప్రదేశ్‌లో 594 కిలోమీటర్ల గంగా ఎక్స్‌ప్రెస్ రహదారిని ప్రధాని మోదీ లాంఛనంగా ప్రారంభించారు. ఆ ఆరు వరుసల అత్యాధునిక రహదారి మీరట్, ప్రయాగ్‌రాజ్‌లను అనుసంధానిస్తుంది.

### 'విశాఖలో గూగుల్'పై సాయిరెడ్డి కీలక వ్యాఖ్యలు..

ఏపీ ప్రభుత్వం రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించేందుకు చేస్తున్న ప్రయత్నాలపై మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి తనదైన శైలిలో స్పందించారు. విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటును స్వాగతిస్తూనే, ఉద్యోగాల కల్పన విషయంలో ప్రభుత్వానికి కీలక సూచనలు చేశారు. ప్రోత్సాహకాలు, భూముల కేటాయింపులకు బదులుగా రాష్ట్ర యువతకు శాశ్వత ఉపాధి లభించేలా స్పష్టమైన హామీ ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుకు శంకుస్థాపన చేసిన సందర్భంగా మంత్రి నారా లోకేశ్ చేసిన ప్రసంగంపై విజయసాయిరెడ్డి స్పందించారు. ఇలాంటి వేదికలపై రాజకీయ ప్రసంగాలు చేయడం కన్నా, గూగుల్ ద్వారా రాష్ట్ర యువతకు ఎంతకాలంలో, ఏయే విభాగాల్లో, ఎన్ని ఉద్యోగాలు వస్తాయో స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను ప్రకటించి ఉంటే బాగుండేదని ఆయన ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఐటీ రంగంలో భారీ స్థాయిలో ఉద్యోగాల కోతలు (లే ఆఫ్స్) ఉన్నాయని గుర్తుచేస్తూ, ఇలాంటి తరుణంలో ఉపాధిపై ప్రభుత్వ భరోసా ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఐటీ కంపెనీలకు ప్రభుత్వం ఎకరా 99 పైసలకే భూములు కేటాయించడంపై తనకు ఎలాంటి అభ్యంతరం లేదని విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. అయితే, ప్రభుత్వం కల్పించే రాయితీలు, ప్రోత్సాహకాలు రాష్ట్ర ప్రజలకు నిరంతరం, భారీ స్థాయిలో ఉపాధిని కల్పించేలా ఉండాలని షరతు పెట్టారు. అప్పుడే అది ప్రజా ప్రయోజనాల కోసం జరిగిన ఒప్పందంగా పరిగణించవచ్చని ఆయన తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఏపీ ప్రభుత్వం పెట్టుబడులను ఆకర్షించేందుకు పలు కంపెనీలకు భారీ ప్రోత్సాహకాలు ప్రకటిస్తున్న విషయం తెలిసిందే.

# టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన నారా లోకేశ్

కేవలం పర్మిషన్లతో కాదని, పనితోనే పదవులు వస్తాయని నిరూపించారని ప్రశంసించారు. బుధవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ సభ అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చంద్రబాబు... పొలిట్ బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీ సభ్యులతో ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ లోకేశ్ ప్రతిభ, పట్టుదలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ప్రతిపక్షంలో ఉన్నప్పుడు లోకేశ్ అత్యంత కీలక పాత్ర పోషించారు. కార్యకర్తలను నిరంతరం చైతన్యవంతం చేశారు. అధికారంలోకి వచ్చాక పార్టీని మరింత ముందుకు నడిపిస్తున్నారు. కార్యకర్తల సంక్షేమం నుంచి శిక్షణా తరగతుల వరకు అన్ని బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. 20 లక్షల ఉద్యోగాల హామీని నెరవేర్చేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఈరోజు ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు ఏపీ వైపు చూస్తున్నాయంటే దానికి లోకేశ్ కృషే కారణం. ఆయన సమర్థతను గుర్తించే వర్కింగ్ ప్రెసిడెంట్ అనే అత్యున్నత బాధ్యతను అప్పగించాం. ఇది పదవి కాదు, బాధ్యత" అని చంద్రబాబు స్పష్టం చేశారు.

**నూతన కమిటీ కూర్పుపై చంద్రబాబు వ్యాఖ్యలు**

కొత్త కార్యవర్గ కూర్పుపై మాట్లాడుతూ, ఎన్నో సమీకరణాలను పరిగణనలోకి తీసుకున్నామని తెలిపారు. "సీనియార్టీ, సిన్సియార్టీ, సోషల్ రీ–ఇంజనీరింగ్ ఆధారంగా ఈ కమిటీలను ఏర్పాటు చేశాం. సీనియర్ల అనుభవాన్ని గౌరవిస్తూనే, యువతకు, కొత్తవారికి అవకాశాలు కల్పించాం. కష్టపడి పనిచేసిన వారికే పట్టం కట్టాం. పార్టీ చరిత్రలో తొలిసారిగా ఒక మండల పార్టీ అధ్యక్షురాలికి, క్లస్టర్ ఇన్‌చార్జికి పొలిట్ బ్యూరోలో స్థానం కల్పించి 'కార్యకర్తే అధినేత' అనే నినాదాన్ని నిజం చేశాం. మహిళలకు పెద్దపీట వేశాం" అని వివరించారు.

**మనం సరిగ్గా పనిచేసిన దానికి నిదర్శనం అదే**

మరో మూడేళ్లలో ఎన్నికలు వస్తాయన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని చంద్రబాబు నేతలకు, కార్యకర్తలకు సూచించారు. "2024 ఎన్నికల్లో వచ్చిన ఓట్ల కంటే ప్రతి బూత్‌లో కూటమికి ఎక్కువ ఓట్లు రావాలి. అదే మనం సరిగ్గా పనిచేసిన దానికి నిదర్శనం. మనం చేసిన అభివృద్ధి, తెచ్చిన మార్పు, పడిన కష్టాన్ని ప్రజలకు వివరించాలి. రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ వెంటిలేటర్‌పై ఉంటే, కేంద్రం సహకారంతో దాన్ని గాడిన పెడుతున్నాం. సూపర్ సిక్స్ హామీలను నెరవేరుస్తూ, సంక్షేమాన్ని అందిస్తున్నాం. పోలవరం, అమరావతి పనులు మళ్లీ పరుగులు పెడుతున్నాయి. రాష్ట్రానికి పోయిన బ్రాండ్ ఇమేజ్‌ను తిరిగి తీసుకొస్తున్నాం" అని తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం కూడా తామే తెచ్చామని చెబుతారు. ప్రతిపక్షంపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. "గొడ్డలి పార్టీకి 'సీసీడీ' (క్రెడిట్ చోరీ డిజార్డర్) అనే మానసిక వ్యాధి సోకింది. వీరిని ఇలాగే వదిలేస్తే, దేశానికి స్వాతంత్ర్యం కూడా తామే తెచ్చామని చెబుతారు. మనం చేసే మంచి పనులను అడ్డుకోవడమే వారి పని. సొంత బాబాయిని హత్య చేసి నెపం మనపై నెట్టారు. నా రాజకీయ జీవితంలో ఎంతోమంది నేతలతో పోరాడాను, కానీ తొలిసారిగా నేరస్తులతో పోరాడుతున్నాం. ఈ విషయాన్ని ప్రజలకు వివరించాలి," అని పిలుపునిచ్చారు.

**అహం వీడి, క్రమశిక్షణతో మెలగాలి**

అధికారం వచ్చిందన్న అహం ప్రదర్శించవద్దని, బేషజాలకు పోవద్దని చంద్రబాబు నేతలకు హితవు పలికారు. "ప్రజలు మనల్ని గమనిస్తున్నారు. ఫ్లెక్సీలు, కుర్చీల కోసం గొడవలు పడవద్దు. పవన్ కల్యాణ్ తో నేను బాగానే ఉన్నాను. మిత్ర పక్షాలైన జనసేన, బీజేపీలతో కలిసికట్టుగా పనిచేయాలి. ప్రజలతో సౌమ్యంగా ఉంటూ, ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా నిలవాలి. తప్పు చేస్తే పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది. వన్ టైమ్ ఎమ్మెల్యేలుగా కాకుండా, మళ్లీ మళ్లీ గెలిచేలా ప్రజాసేవ చేయాలి" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీకి చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అమ్మాయిలు అదరహో!

హైదరాబాద్: పదో తరగతి పరీక్షల ఫలితాల్లో అమ్మాయిలు అదరహో అనిపించారు. బాలుర కంటే బాలికలు 2.19 శాతం అధికంగా ఫలితాలు సాధించారు. బుధవారం టెన్త్ పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితారాణా, పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు ఇ.నవీన్ నికోలస్, విద్యాశాఖ అదనపు సంచాలకుడు పీవీ శ్రీహరి, జి.రమేశ్ తదితరులు బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు ఎస్‌సీఈఆర్‌టీ క్యాంపస్‌లో టెన్త్ ఫలితాలను విడుదల చేశారు. పదో తరగతి పరీక్షలు మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు జరిగాయి. సీబీఎస్ఈ టైమ్‌టేబుల్ మోడల్‌లో ఈసారి పరీక్షలు నిర్వహించారు. పరీక్షకు, పరీక్షకు మధ్య నాలుగైదు రోజుల విరామం ఉండేలా నిర్వహించడంతో పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు విద్యార్థులకు ఎంతగానో దోహదపడింది. దీంతో ఉత్తీర్ణత కూడా గణనీయంగా పెరిగింది. ఈ ఏడాది మొత్తం 5,26,166 మంది పరీక్షలకు హాజరు కాగా, వీరిలో 5,16,815 మంది రెగ్యులర్ విద్యార్థులు, 9,351 మంది వన్‌టైమ్ ఫెయిలైన విద్యార్థులున్నారు. పరీక్షలు రాసిన మొత్తం విద్యార్థుల్లో 4,97,312 మంది ఉత్తీర్ణులయ్యారు. పాసైన వారిలో 4,91,774 మంది రెగ్యులర్, 5,538 మంది వన్‌టైమ్ ఫెయిల్ విద్యార్థులున్నారు. రెగ్యులర్ కేటగిరీలో 95.15 శాతం ఉత్తీర్ణత నమోదైంది. గత ఏడాది 92.78 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. ఈసారి 2.37 శాతం పెరిగింది. తాజా ఫలితాల్లో బాలికలు 96.26 శాతం మంది, బాలురు 94.07 శాతం ఉత్తీర్ణులయ్యారు.

**జూన్ 5 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ**

టెన్త్ పరీక్షల్లో ఫెయిలైన అభ్యర్థులు ఆందోళన చెందొద్దని విద్యాశాఖ సూచించింది. జూన్ 5 నుంచి 12 వరకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు పీవీ శ్రీహరి తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షలు జరుగుతాయి. ఫెయిలైన విద్యార్థులు అడ్వాన్స్‌డ్ పరీక్షలు రాయాలనుకుంటే మే 14 కల్లా ఫీజును సంబంధిత ప్రధానోపాధ్యాయుడికి చెల్లించాలి. హెడ్‌మాస్టర్లు ఇ--ఎన్ఆర్‌లను డీఈఓకు మే 15లోగా సమరి?పస్తారు. డీఈఓలు ఇ--ఎన్ఆర్‌లను మే 16లోగా ప్రభుత్వ పరీక్షల విభాగానికి అందజేయాలి. రూ.50 ఆలస్య రుసుముతో పరీక్షకు రెండ్రోజుల ముందు వరకు ఫీజు చెల్లించే అవకాశం ఉంది.

**ములుగు ఫస్ట్... హైదరాబాద్ లాస్ట్**

2026 టెన్త్ ఫలితాల్లో ములుగు జిల్లా టాప్‌లో నిలిచింది. 99.30 శాతం ఉత్తీర్ణతతో టాప్‌లో నిలబడగా... అట్టడుగు స్థానంలో హైదరాబాద్ జిల్లా 89.23 శాతంతో ఉండిపోయింది. టెన్త్ ఫలితాలను విద్యార్థులు పాఠశాల విద్యాశాఖ నిర్దేశించిన వెబ్‌సైట్‌లలో చూసుకోవచ్చు. రానున్న 15 రోజులు ఈ ఫలితాలు అందుబాటులో ఉంటాయి. జవాబు పత్రాల రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ కోసం ఈనెల 30 నుంచి మే 14 వరకు ష్ట్రజూం://ఎంఠ్.వశ్రీఖఅస్త్రుఖఋ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. మార్కుల రీకౌంటింగ్ కోసం రూ.500 ఫీజు, రీవెరిఫికేషన్ కోసం ఒక్కో సబ్జెక్టుకు రూ.1,000 చెల్లించాలి. రీవెరిఫికేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు.

# బెంగాల్‌లో హోరాహోరీ



బీజేపీ మధ్య హోరాహోరీ పోరు నెలకొన్నట్లు అంచనాలు సూచించాయి. కేరళలో సీపీఎం సారథ్యంలోని ఎల్‌డీఎఫ్ అధికారాన్ని కోల్పోయి కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ అధికారంలోకి రానున్నట్లు ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. అస్సాంలో బీజేపీ అధికారాన్ని నిలబెట్టుకుంటుండగా పుదుచ్చేరిలో సైతం బీజేపీ సారథ్యంలోని కూటమే విజయం సాధించనున్నట్లు ఎగ్జిట్ పోల్స్ అంచనాలు చెబుతున్నాయి.

**బెంగాల్‌లో హోరాహోరీ**

పశ్చిమ బెంగాల్‌లో అధికార టీఎంసీ, బీజేపీ మధ్య హోరాహోరీ పోరు ఏర్పడినట్లు ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు సూచిస్తున్నాయి. మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ సర్వేలు బీజేపీకే విజయావకాశాలు అధికంగా ఉన్నట్లు అంచనా వేయగా పీపుల్స్ పల్స్, పోల్ ఆఫ్ ఎగ్జిట్ పోల్స్ సర్వేలు మాత్రం మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ మరోసారి అధికార పీఠాన్ని దక్కించుకోనున్నట్లు అంచనా వేశాయి.

**మూడో స్థానానికి టీవీకే**

తమిళనాడులో అధికార డీఎంకే వరుసగా రెండవ సారి అధికారాన్ని చేపట్టనున్నట్లు అనేక సర్వే సంస్థలు అంచనా వేశాయి. బీజేపీతో చేతులు కలిపి బరిలోకి దిగిన అన్నాడీఎంకేకు మరోసారి ఓటమి తప్పదని సర్వేలు పేర్కొన్నారు. రాజకీయ అరంగేట్రం చేసి తొలిసారి ఎన్నికల పోరులో పాల్గొన్న సినీనటుడు విజయ్ సారథ్యంలోని టీవీకేకి రెండంకెల సీట్లు దక్కే అవకాశం ఉన్నట్లు సర్వేలు అంచనా వేశాయి.

కేరళలో అధికార ఎల్‌డీఎఫ్‌కు ఎదురుదెబ్బ తగలనున్నట్లు ఎగ్జిట్‌పోల్స్ అంచనా వేశాయి. విజయన్ నేతృత్వంలో రెండుసార్లు అధికారంలోకి వచ్చిన ఎల్‌డీఎఫ్‌కు ఈసారి పరాజయం తప్పేలా లేదని సూచించాయి. కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్‌కు ఈ దఫా ఓటర్లు పట్టం కట్టినట్లు అంచనాలు తేల్చాయి. అస్సాంలో బీజేపీ హ్యాట్రిక్ విజయం సాధించనున్నట్లు సర్వే సంస్థలు అంచనా వేశాయి. బీజేపీ కూటమికి 88-100 స్థానాలు, కాంగ్రెస్ కూటమికి 24-36 స్థానాలు దక్కవచ్చని యాక్సిస్ మై ఇండియా అంచనా వేసింది. పీపుల్స్ పల్స్ సర్వే ప్రకారం బీజేపీ కూటమికి 68-72, కాంగ్రెస్ కూటమికి 22-26 సీట్లు దక్కవచ్చని అంచనా. పుదచ్చేరిలో బీజేపీ కూటమికే విజయావకాశాలు ఉన్నట్లు సర్వేలు అంచనా వేశాయి. ఎగ్జిట్ పోల్స్ అంచనాలు ఎలా ఉన్నప్పటికీ మే 4న వెలువడే తుది ఫలితాలు పార్టీలు, అభ్యర్థుల తలరాతను నిర్ణయించనున్నాయి.

# ఏపీలో ఒకవైపు ఎండలు, మరోవైపు వర్షాలు

ఆంధ్రప్రదేశ్‌లో విభిన్న వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. ఒకవైపు ఎండలు మండిపోతుండగా, మరోవైపు పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. రాష్ట్రంలో రానున్న 24 గంటల్లో కొన్ని జిల్లాల్లో తీవ్ర వడగాల్పులు, మరికొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) వెల్లడించింది. వివరాల్లోకి వెళితే, బుధవారం నెల్లూరు జిల్లా కొమ్మిపాడులో రాష్ట్రంలోనే అత్యధికంగా 44.1 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. గురువారం విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లోని 10 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, మరో 20 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని ఏపీఎస్డీఎంఏ తెలిపింది. మరోవైపు ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు కూడా నమోదవుతున్నాయి. విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. అలాగే, రాయలసీమ, ఉత్తరాంధ్రలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడవచ్చని అంచనా వేసింది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల సంస్థ సూచించింది. ఉరుములు, మెరుపులతో వర్షం కురుస్తున్నప్పుడు రైతులు, పశువుల కాపరులు చెట్ల కింద ఆశ్రయం పొందవద్దని హెచ్చరించింది. అదేవిధంగా, ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరింది.



# జర్నలిస్టు మృతిపై విచారణ జరపాలి హంతకులను కఠినంగా శిక్షించాలి

ఓడి చెరువు,వజ్ర భారతి ఏప్రిల్ 29:-ఆంధ్రజ్యోతి జర్నలిస్టు జగన్ మోహన్ రెడ్డి మృతిపై విచారణ జరిపించి,ఆయన హత్యకు కారకులైన వారిని కఠినంగా శక్షించాలని డి చెరువుమండల పాత్రికేయు లు డిమాడ్ చేశారు.ఆంధ్రజ్యోతి పాత్రికేయుడు జగన్ మోహన్ రెడ్డి హత్యకు నిరసనగా ఏపీయూడబ్ల్యూజే మండల అధ్యక్ష,కార్యదర్శులు, షాజహాన్ బాషా, రంగప్పల ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమా లు చేపట్టారు.ఈ సందర్భంగా జగన్ మోహన్ రెడ్డి హత్యను నిరసిస్తూ తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డికి,ఎస్సై మల్లికార్జున రెడ్డికి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సభ్యుడు వసంతం భుజంగరావు,ఏపీయూడబ్ల్యూజే మండల అధ్యక్ష,కార్యదర్శులు షేక్ షాజహాన్ భాష,రంగప్ప లు మాట్లాడుతూ....వి.కోట మండల కేంద్రంలో ఆంధ్రజ్యోతి జర్నలిస్టుగా పనిచేస్తున్న జగన్మోహన్ రెడ్డి కొందరి అవినీతిపై వార్తలు ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రచురించిన నేపథ్యంలో, మంగళవారం తెల్లవారుజామున వాకింగ్ చేస్తున్న సమయంలో అతి దారుణంగా,కిరతకంగా కొంతమంది ఎర్రచందనం మాఫియా,రౌడీ మూకలు కలిసి తరిమి కత్తులతో నరికి అతి దారుణంగా హత్య చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసినట్లేన న్నారు.ఆంధ్రజ్యోతి ఉదయగిరి జగన్ పై జరిగిన దాడిని ఓడి చెరువు మండల పాత్రికేయులు తీవ్రంగా



ఖండిస్తున్నామని వారు పేర్కొన్నారు.జరిగిన ఈ హత్యాకాండను నిరసిస్తూ ఓడి చెరువు మండల కేంద్రంలో తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డికి,ఎస్సై మల్లికార్జున్ రెడ్డికి బుధవారం మండల పాత్రికేయ బృందం వినతిపత్రం అందజేశామని వారు తెలిపారు.జగన్ హత్యకు నిరసనగా ఆందోళన చేపట్టారు.ఈ ఆందోళనలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ఖండించాలని,దాడులపై ప్రభుత్వం ప్రత్యేక చట్టాలను ఏర్పాటు చేయాలన్నారు.ప్రజాస్వామ్యంలో ఫోర్త్ పిల్లర్ గా ఉన్న పాత్రికేయులను హత్య చేసిన దుండవులను ప్రభుత్వం ఎన్కౌంటర్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.నిత్యం ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేసి అవినీతి,అక్రమాలను వెలికి తీసిన జగన్ హత్య చేయడన్ని ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండించాలని డిమాండ్ చేశారు. అలాగే మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని,ఆర్థిక సహాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఓడి చెరువు మండల పాత్రికేయులు బుద్ధల గోపీనాథ్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,ప్రైమ్ నైన్ మహేశ్వర్ రెడ్డి, కుంచపు శ్రీనివాసులు,మోమిన్ ఫయాజ్,కత్తి ఆనంద్,దావు భాయి,మహబూబ్ బాషా, హెచ్ఎంటీవీ ఫిరోజ్, అంజినేయులు నాయుడు, గుండ్లూరు బాబా ఫక్రుద్దీన్, ఆంజనేయులు,సుమన్ టీవీ రాజు తదితరులు పాల్గొన్నారు...



## జర్నలిస్టులకు రక్షణ కల్పించాలి - - చట్టబద్ధత తీసుకురావాలి

### దోషులను వెంటనే శిక్షించాలి పాత్రికేయుల డిమాండ్

**జీలుగుమిల్లి (వజ్ర భారతి) ఏలూరు జిల్లా ఇంచార్జ్ ఏప్రిల్ 29:** చిత్తూరు జిల్లా వి.కోటలో ఆంధ్రజ్యోతి విలేఖరి జగన్మోహన్ రెడ్డి హత్యను ఖండిస్తూ, ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద పాత్రికేయులు బుధవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా జీలుగుమిల్లి తహసిల్దార్ బి. వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. సీనియర్ పాత్రికేయుడు కోలా రాము మాట్లాడుతూ, విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టును దారుణంగా హత్య చేయడం తీవ్ర ఆందోళన కలిగించిందని అన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన దోషులను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని, ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని కోరారు. మృతుడు జగన్మోహన్ రెడ్డి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.1 కోటి పరిహారం అందించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.అలాగే, ఆంధ్రజ్యోతి యాజమాన్యం కూడా రూ.50 లక్షల పరిహారం చెల్లించి, కుటుంబానికి అన్ని విధాలా అండగా నిలవాలని కోరారు. మీడియా ప్రతినిధులపై దాడులకు పాల్పడే వారికి కఠిన శిక్షలు విధించేలా చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో బొంతు రామకృష్ణ, నక్క రవి, జెట్టి రామకృష్ణ, క్రొవ్విడి నాగేంద్రప్రసాద్, చేపల లక్ష్మణ్, తలారి సతీష్, దారా మనోజ్, బొంతు రాంబాబు, కడిమి సాయి, ఒరిగేటి బెంజి, బట్టు సందీప్, గెద్దం జనార్ధన్, కొప్పుల కృష్ణమోహన్, ఓబిలి శెట్టి రవితేజ, చిత్తపుడి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంధన కొరత కూటమి ప్రభుత్వ చేతకాని తనము -- తోట రామకృష్ణ




**తాళ్లపూడి, వజ్ర భారతి ఏప్రిల్ 29:** రాష్ట్రం లో ఇంధన సెగ, కూటమి ప్రభుత్వ చేతగాని తనమే అనివైస్సార్సీపీ నాయకులు రాజానగరం నియోజకవర్గ పరిశీలకులు తోట రామకృష్ణ తెలిపారు . డీజిల్, పెట్రోల్ నిల్వలు నిండుకోవడంతో రవాణా వ్యవస్థ పూర్తిగా ఇబ్బంది లో పడిందని, గతంలో యూరియా, గ్యాస్ కొరత నేడు డీజిల్ కొరత తోఅటు ఆటోలు, ద్విచక్ర వాహనాలు కూడా నడవలేని పరిస్థితి నెలకొందని అన్నారు. ప్రస్తుతం వరి కోతల సీజన్ కావడంతో డీజిల్ లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కేంద్రంతో కూటమి చర్చలు జరిపి, రాష్ట్రానికి ఇంధన సరఫరాను పునరుద్ధరించాలని, ప్రజల కష్టాలను తీర్చాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఒడిశా సెంటూరియన్ యూనివర్సిటీ విద్యార్థుల వ్యవసాయ సేవా కార్యక్రమం

### రైతులకు ఆధునిక పద్ధతులపై అవగాహన కోరసవాడలో చురుకైన కార్యక్రమం



**పోలవరం (వజ్ర భారతి) ఏలూరు జిల్లా ఇంచార్జ్ ఏప్రిల్ 29:** ఒడిశా రాష్ట్రంలోని సెంటూరియన్ యూనివర్సిటీకి చెందిన వ్యవసాయ విద్యార్థులు తమ గ్రామీణ వ్యవసాయ పనుల అనుభవ కార్యక్రమం (రూరల్ అగ్రికల్చరల్ వర్క్ ఎక్స్పీరియన్స్ ప్రోగ్రామ్)లో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని కోరసవాడ గ్రామంలో రైతులతో పరస్పర చర్చలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలు, అనుభవాలను తెలుసుకుని, వాటికి అనుగుణంగా సలహాలు అందించారు.అదనంగా, సెంటూరియన్ యూనివర్సిటీ నిర్వహించిన ఉత్కల్ కృషి మేళా కార్యక్రమం గురించి రైతులకు వివరించారు. ఈ మేళా రైతుల కోసం నిర్వహించే విస్తృత స్థాయి కార్యక్రమం కాగా, ఇందులో వివిధ రకాల వ్యవసాయ యంత్రాలు, పంటల కోసం అవసరమైన ఇన్‌పుట్స్, కొత్త సాంకేతిక పద్ధతులు ప్రదర్శించబడతాయి. రైతులు తమ సందేహాలను నిపుణులతో చర్చించి నివృత్తి చేసుకునే అవకాశాన్ని ఈ మేళా కల్పిస్తుంది.జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు రైతులతో కలిసి వేడుకలు నిర్వహించి, వారి అనుభవాలను తెలుసుకున్నారు. గ్రామీణ రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులను చేరవేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు పసుపు స్టిక్కీ ట్రాప్ (పసుపు అంటుకునే ఉచ్చు) వినియోగం మరియు దాని ప్రయోజనాలను రైతులకు వివరించారు. అలాగే మొక్కజొన్న పంటలో కీటక నియంత్రణకు సాంస్కృతిక మరియు జీవ నియంత్రణ పద్ధతులపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు భవ్య, శ్రావ్య, ఝాన్సీ, ప్రణతి, శరణ్య పాల్గొని రైతులకు సాంకేతిక పరిజ్ఞానం అందిస్తూ వ్యవసాయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించారు.

## జర్నలిస్టు హత్యపై నిరసనలు విచారణ జరపాలని డిమాండ్



అమడగూరు,వజ్ర భారతి ఏప్రిల్ 29:-ఆంధ్రజ్యోతి జర్నలిస్టు జగన్మోహన్ రెడ్డి హత్యను ఖండిస్తూ అమడగూరు మండల పాత్రికేయులు బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. హంతకులను కఠినంగా శిక్షించాలని,ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మండల పాత్రికేయులు తహసిల్దార్ మారుతి ప్రకాష్‌కు వినతిపత్రం సమర్పించారు.అనంతరం పాత్రికేయులు మాట్లాడుతూ,చిత్తూరు జిల్లా వి.కోట మండల కేంద్రంలో ఆంధ్రజ్యోతి జర్నలిస్టుగా పనిచేస్తున్న జగన్మోహన్ రెడ్డి అవినీతి అంశాలపై వార్తలు ప్రచురించిన నేపథ్యంలో,మంగళవారం తెల్లవారుజామున వాకింగ్‌కు వెళ్లిన సమయంలో కొంతమంది ఎర్రచందనం మాఫియా,రౌడీ మూకలు కలిసి కత్తులతో దాడి చేసి దారుణంగా హత్య చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ ఘటనను అమడగూరు మండల పాత్రికేయులు తీవ్రంగా ఖండిస్తూ,జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని కోరారు.ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభంగా ఉన్న పాత్రికేయులను లక్ష్యంగా చేసుకుని జరిగే దాడులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.అలాగే మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని,కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని,తగిన ఆర్థిక సహాయం అందించాలని కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో మండల పాత్రికేయులు రమణ,చంద్రశేఖర్, రమేష్,నరసింహులు,సోమశేఖర్,మహేష్,ఉత్తప్ప,గంగాధర్,రవి, నాగరాజు,సురేష్,శ్రీనివాసులు,రాజశేఖర్,దొడ్డప్ప, రామంజులు,నరసింహులు,వెంకటేష్,తదితర పాత్రికేయులు పాల్గొన్నారు.

## అమెరికా పర్యటనకు వెళ్తున్న ఎమ్మెల్యే సత్యప్రభకు శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నాయకులు

### ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి,పర్వత సురేష్,అంబటి బుజ్జి,వెలుగుల నాని



**వజ్రభారతి,స్టేట్,బ్యూరో,ఏప్రిల్,29:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా అమెరికా పర్యటనకు వెళుతున్న సందర్భంగా కాకినాడ జిల్లా ఎంపీపీ సమాఖ్య సంఘ అధ్యక్షులు,ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి,రాష్ట్ర టీడీపీ కార్యదర్శి, అన్నవరం దేవస్థానం పాలకమండలి సభ్యులు పర్వత సురేష్, ప్రత్తిపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధి కమిటీ చైర్మన్ వెలుగుల నాని,యువ నాయకులు అంబటి బుజ్జి,దలే నవీన్,అంబటి రాంబాబు,బొల్లు మనోజ్ తదితరుల శుభాకాంక్షలు తెలియచేశారు.అమెరికా పర్యటనకు వెళుతున్న సందర్భంగా భాగంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభను హైదరాబాద్ ఎయిర్ పోర్టులో కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు.

## ఆర్టీసీ బస్ ఢీ కొట్టి వ్యక్తి మృతి

తాళ్లపూడి, వజ్ర భారతి ఏప్రిల్ 29: తాళ్లపూడి మండలం లో ఆర్టీసీ బస్ వ్యక్తిని ఢీ కొన్న సంఘటన చోటు చేసుకుంది. తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని రావురూపాడు అడ్డరోడ్డు వద్ద నిడదవోలు నుండి పోలవరం వెళ్తున్న నిడదవోలు డిపో ఆర్టీసీ బస్సు బైక్ పై వెళుతున్న వ్యక్తి ని ఢీ కొంది. మలకపల్లి కి చెందిన గేడ్డం రాజు (55) బస్ వెనుక వైపు చక్రం క్రింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఇంటి వద్ద బంధువులు కోసం స్వీట్స్ తెచ్చేందుకు మలకపల్లి నుండి పెద్దేవం వెళ్తుండగా ఈ హృదయ విధారక సంఘటన చోటు చేసుకుంది. తాళ్లపూడి ఎస్.ఐ టి.రామకృష్ణ నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృత దేహాన్ని పోస్ట్ మార్టం కోసం కొవ్వూరు తరలించారు.




## పోలవరంలో సందడిగా 'ఓనీల' పండుగ

### ముఖ్య అతిథిగా శాప్ డైరెక్టర్ జగదీశ్వరి

### చిన్నారులకు ఆశీర్వాదం వేడుకకు ప్రత్యేక ఆకర్షణ

**పోలవరం (వజ్ర భారతి) ఏలూరు జిల్లా ఇంచార్జ్ ఏప్రిల్ 29:** పోలవరం మండలంలో ఓనీల (లంగా-ఓణీ) శుభకార్యం అత్యంత వైభవంగా జరిగింది.డిప్యూటీ ఎంపీడీవో విజయ్ కుమారి, రఫీ దంపతుల కుమార్తెల వేడుకకు విశేష ఆహ్వానం లభించింది.ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ శ్రీమతి కొవ్వాసు జగదీశ్వరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఆమె రాకతో వేడుక ప్రాంగణంలో కొత్త ఉత్సాహం, సందడి నెలకొంది.చిన్నారులతో సాన్నిహిత్యంగా మాట్లాడి వారి ముచ్చట్లు తెలుసుకున్నారు.నూతన వస్త్రాలు ధరించిన చిన్నారులకు ఆశీర్వాదాలు అందజేశారు.కుటుంబ సభ్యులను అభినందించి శు భాకాంక్షలు తెలిపారు.పిల్లల భవిష్యత్తు ప్రకాశవంతంగా ఉండాలని ఆకాంక్షించారు.బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకను ఉత్సాహంగా నిర్వహించారు.చిన్నారుల చిరునవ్వులు, పెద్దల దీవనల మధ్య కార్యక్రమం ఘనంగా ముగిసింది.

## డిజిటల్ జన గణన నమోదు కు 30 వరకే గడువు



తాళ్లపూడి: వజ్ర భారతి ఏప్రిల్ 29: 2027 జన గణన డిజిటల్ విధానం ద్వారా నమోదు చేసుకునేందుకు నేటి తో (30 వ తేదీ) ఆఖరని తాళ్లపూడి మండల తహసీల్దార్ లక్ష్మి లావణ్య, ఏ.ఎస్.ఓ నాయుడు తెలిపారు . ఇప్పటికే తమ సిబ్బంది కొన్ని ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంక్ లు, ప్రవేట్ కార్యాలయాలు కు వెళ్లి వారికి అవగాహన కల్పించటం జరిగిందన్నారు. స్వీయ గణన నమోదు నెట్ గలిగిన మొబైల్ కలిగిన వారంతా se.censes.gov.in అనే లింక్ ద్వారా స్వీయ గణన చేసుకోవచ్చని తెలిపారు. లింక్ ఓపెన్ చేసి పూర్తి పేరు, ఫోన్ నెం. ఎంటర్ చేయటం ద్వారా ఓటిపి పొందాలి. నివాసం వుండే ప్రదేశం పిన్ కోడ్ నెం. తో మాప్ నందు ఎంటర్ చేయాలి. తదుపరి స్క్రీన్ పై వచ్చే 33 ప్రశ్నలకు సమాధానం ఇచ్చి గణన పూర్తి చేసుకోవచ్చు. గణన పూర్తి అయినట్లుగా 10 అంకెల నెంబర్ పొందుతారు. ఆ నెంబర్ ను మీ ఇంటికి వచ్చిన ఎన్యుమరేటర్కు తెలియ చేయాల్సి ఉంటుంది. డిజిటల్ విధానం లో కంప్లీట్ కాకుంటే అధికారులు గణన పూర్తి చేస్తారని తెలిపారు.



# మహిళల భద్రత, ఆన్లైన్ మోసాలు, యాంటీ డ్రగ్స్ పై కట్టుదిట్టమైన చర్యలు.. తుగ్గలి ఎస్సై పి, నరేష్

## మహిళలు, యువతులు అప్రమత్తంగా ఉండాలి

**తుగ్గలి ఏప్రిల్ 29 (వజ్ర భారతి న్యూస్):** తుగ్గలి మండల పరిధిలోని ప్రధాన గ్రామంలో మహిళల భద్రత, ఆన్ లైన్ మోసాలు, యాంటీ డ్రగ్స్ పై కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని, ప్రస్తుత సమాజ పోకడలను గమనిస్తూ మహిళలు, యువతులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని తుగ్గలి ఎస్సై పి, నరేష్ సూచించారు. తుగ్గలి మండలం రాతన లో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా తుగ్గలి ఎస్సై పి, నరేష్ మాట్లాడుతూ మహిళల భద్రత, ఆన్లైన్ మోసాలు, యాంటీ డ్రగ్స్ పై ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఎవరైనా ఇబ్బందులకు గురయ్యే విదంగా ప్రవర్తిస్తే ఆ విషయాలపై తల్లిదండ్రులకు చెప్పాలన్నారు. అలాంటి ఘటనల నుంచి ఎలా బయటపడటం అనే అంశాలపై అవగాహన కల్పించారు. మహిళల రక్షణ కోసం నిత్యం బస్టాండ్, ప్రధాన చౌరస్తాలు, జన సమీకరణ ప్రాంతాల్లో పోలీసులు నిరంతరంగా పనిచేస్తున్నారు ఆయన చెప్పారు.ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు, విద్యార్థులు భయపడకుండా నేరుగా పోలీస్ స్టేషన్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలన్నారు.



ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంటాయని, చాలా మంది అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్ లైన్ మోసాలు, లోన్ యాప్స్ గురవుతున్నారని, వాటికి జోలికి పోకుండా ఉండాలన్నారు. ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్ 1930 కి సమాచారమివ్వాలని సూచించారు.

అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం పొంచి ఉన్నట్లయినా, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలన్నారు. సోషల్ మీడియా ప్రభావం వల్ల జరిగే సంఘటనల గురించి, తల్లి దండ్రులు తీసుకోవాలసిన జాగ్రత్తలను వివరించారు ఈ కార్యక్రమంలో తుగ్గలి పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో భోజనాలు ప్యాకెట్లు పంపిణీ

**వజ్రభారతి,స్టేట్,బ్యూరో,ఏప్రిల్,29:** వివేకానంద సేవా సమితి సభ్యులు ఆధ్వర్యంలో బుధవారం భోజనం ప్యాకట్లను గంగిరెడ్ల రమణ జ్ఞాపకార్ధశీగా సోదరులు, కుమారులు,బిక్షాటన చేసేవారికి పంపిణి చేసారు.ఈ కార్యక్రమం లో వివేకానంద సేవా సమితి సభ్యులు పెండ్యాల రాజు,సేనాధిపతి రాజు,రమణ కుమారులు గోపి, నాగేంద్ర బాబు,గౌరీ శంకర్,నానీబాబు, సోదరులు చంద్రావు,సత్యనారాయణ లు పాల్గొన్నారు.

## బడి పిలుస్తోంది కార్యక్రమం




**వజ్రభారతి,స్టేట్,బ్యూరో,ఏప్రిల్,29:** రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలను పెంపొందించుట,బడి మానేసిన పిల్లలను తిరిగి విద్యాబాట పట్టించుట,ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్యను అందించుట అనే మహత్తర లక్ష్యాలతో చేపట్టిన "బడి పిలుస్తోంది" కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. కన్నబాబు ఆధ్వర్యంలో యర్రవరం గ్రామంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఏలేశ్వరం మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి) పిలుపు మేరకు గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యాభిమానులు విశేషంగా హాజరై గ్రామమంతా ఇంటింటికీ తిరుగుతూ ప్రజల్లో విద్యా చైతన్యాన్ని నింపారు.ఈ సందర్భంగా గ్రామ నాయకులు వర్మ గోవింద్,బసా ప్రసాద్,మైరాల కనకారావు,గంగిరెడ్ల మణికంఠ,నాని,సూరిబాబు తమ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి పిల్లవాడు బడిలో ఉండటం ప్రతి తల్లిదండ్రి మొదటి బాధ్యత. విద్య మాత్రమే పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి సమిష్టి కృషితోనే విద్యావంతమైన, అభివృద్ధి చెందిన సమాజాన్ని నిర్మించగలం" అని పిలుపునిచ్చారు.అలాగే పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ పంపిన ప్రసాద్,కమిటీ సభ్యులు,కన్వీనర్ ప్రధానోపాధ్యాయులు యన్.కన్నబాబు గ్రామ ప్రజలకు బడి పిలుస్తోంది కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యాలను వివరించారు.

## స్వచ్ఛ పథం కార్యక్రమం చేపట్టిన పంచాయతీ అధికారులు...



**అమడగూరు,వజ్రభారతి,ఏప్రిల్ 29:** అమడగూరు మండలంలో స్వచ్ఛ పథం కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామపంచాయతీలకు చెందిన గ్రీన్ అంబాసిడర్లు,పంచాయతీ అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.డిప్యూటీ ఎంపీడీవో మద్దిలేటి ప్రత్యేకంగా హాజరై కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.ఈ సందర్భంగా అమడగూరు గ్రామ పరిధిలోని ప్రధాన రహదారులు,కాలనీలను శుభ్రపరిచారు.అనంతరం అధికారులు ఇంటింటికి వెళ్లి ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా,చెత్త బండ్లలో వేయాలని సూచించారు.ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని అధికారులు తెలిపారు.గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు కూడా భాగస్వాములవ్వాలని,పంచాయతీ సిబ్బందికి పూర్తి సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ అధికారులు మమత,చంద్ర,తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా కోనాల భీమారావు ఎన్నిక...



**తణుకు, వజ్రభారతి, ఏప్రిల్ 29:** తిరుపతిలో ఈ నెల 26,27, 28 తేదీల్లో జరిగిన ఏఐటీయూసీ 18వ రాష్ట్ర మహాసభల్లో పశ్చిమ గోదావరి జిల్లా నుంచి ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా తాను ఎన్నికైనట్లు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కోనాల భీమారావు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి,వారి చట్టబద్ధమైన హక్కుల సాధనకు ఏఐటీయూసీ ఎప్పుడూ ముందుంటుందన్నారు. రాబోయే రోజుల్లో కార్మిక వ్యతిరేక విధానాలపై జరిగే పోరాటాల్లో, ఉద్యమాల్లో మరింత చిత్తశుద్ధితో, క్రియాశీలక పాత్ర పోషించనున్నట్లు భీమారావు స్పష్టం చేశారు.జిల్లాలోని కార్మిక సంఘాల బలోపేతానికి,అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా భీమారావు పేర్కొన్నారు.

# జర్నలిస్టుల రక్షణ చట్టం తేవాలి జంగారెడ్డిగూడెంలో ధర్నా

### ఆంధ్రజ్యోతి రిపోర్టర్ జగన్మోహన్ రెడ్డి హత్యకు జర్నలిస్టుల నిరసన

### మీడియా భద్రతపై ప్రభుత్వం స్పందించాలని డిమాండ్

### జగన్మోహన్ రెడ్డి హత్యపై జర్నలిస్టుల ఆగ్రహం

**జంగారెడ్డిగూడెం (వజ్ర భారతి) ఏలూరు జిల్లా ఇంచార్జ్ ఏప్రిల్ 29 :** చిత్తూరు జిల్లా వి.కోటలో ఆంధ్రజ్యోతి విలేకరి జగన్మోహన్ రెడ్డి దారుణ హత్యను ఖండిస్తూ, బుధవారం జంగారెడ్డిగూడెంలో జర్నలిస్టులు నిరసన చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ ఆధ్వర్యంలో రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ధర్నా అనంతరం రెవెన్యూ డివిజనల్ అధికారిణి ఎం.వి. రమణకు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యుడు వాసా సత్యనారాయణ మాట్లాడుతూ, జర్నలిస్టు జగన్మోహన్ రెడ్డిని కిరాతకంగా హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని కోరారు.అలాగే, హతుడి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.1 కోటి పరిహారం అందించాలని, కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు. ఆంధ్రజ్యోతి యాజమాన్యం కూడా రూ.50 లక్షల పరిహారం చెల్లించి కుటుంబాన్ని ఆదుకోవాలని సూచించారు.ఎలక్ట్రానిక్ మీడియా జంగారెడ్డిగూడెం పట్టణ అధ్యక్షుడు మొడియం ప్రసాద్ మాట్లాడుతూ, ఇలాంటి దాడులు మళ్లీ జరగకుండా నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో



సీనియర్ జర్నలిస్టులు కే.వి. రమణరావు, డి.వి. భాస్కరరావు, పాలడుగుల రామకృష్ణ, కె. వెంకట్, మనెల్లి గంగరాజు, వందవాసు శ్రీనివాస్, నందూరి కిషోర్ బాబు, నాగసూరి బాలసుబ్రమణ్యం, ఎం.చందు వెంకట్, జె. నరేష్, కంచర్ల శ్రీనివాస్, ఎస్. నాగరాజు, అందుగుల నానాజీ, తోట నాగబాబు, బడిగంటి మోహన్, కె. సురేష్, తెల్లం హేమంత్, ఫణి, రాఘవ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర మాజీ బీజేవైఎం అధ్యక్షుడు మిట్ట వంశి వివాహ వేడుకలకు హాజరైన బిజెపి నాయకులు తుగ్గలి నవీన్ రెడ్డి

### వివాహ వేడుకలలో పలువురు ప్రముఖులను కలిసిన నవీన్ రెడ్డి

**తుగ్గలి ఏప్రిల్ 29 (వజ్ర భారతిన్యూస్):** రాష్ట్ర మాజీ భారతీయ జనతా యువ మోర్చా అధ్యక్షులు మిట్ట వంశి వివాహ వేడుకలకు పత్తికొండ నియోజకవర్గం బిజెపి నాయకులు తుగ్గలి నవీన్ రెడ్డి హాజరయ్యారు.మంగళవారం రోజున బెంగళూరులోని చమర వజ్ర ప్యాలెస్ గ్రౌండ్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన వివాహ వేడుకలకు హాజరై రాష్ట్ర మాజీ బీజేవైఎం అధ్యక్షులు వంశీ కు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వివాహ వేడుకలలో భాగంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్,రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, దయాకర్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి, టీటీడీ ట్రస్ట్ బోర్డ్ మెంబర్ భాను ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర బీజేవైఎం అధ్యక్షులు సునీల్ రెడ్డి, ఆలూరు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు నారాయణ,చల్లా శ్రీలక్ష్మి తదితర రాజకీయ ప్రముఖులను కలిసి పలు అంశాల పట్ల చర్చించినట్లు బిజెపి నాయకులు తుగ్గలి నవీన్ రెడ్డి తెలియజేశారు.రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్,ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ లతో పత్తికొండ నియోజకవర్గానికి సంబంధించి పలు కీలకమైన విషయాల గురించి చర్చించినట్లు పత్తికొండ నియోజకవర్గం బిజెపి నాయకులు తుగ్గలి నవీన్ రెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన బిజెపి మంత్రులు,నాయకులు,ప్రజా ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.



## కల్యాణం .. కమనీయం ..

### సాంప్రదాయ బద్దంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం ..

### పట్టు వస్త్రాలను అందించిన ఎమ్మెల్యే అంజిబాబు

**భీమవరం, వజ్రభారతి, ఏప్రిల్ 29:** కళ్యాణం.. కమనీయం .. శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని సంప్రదాయ బద్దంగా నిర్వహించారు. భీమవరం జెపి రోడ్డులోని శ్రీపద్మావతి వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం రాత్రి స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి పట్టు వస్త్రాలను ముత్యాల తలంబ్రాలను అందించారు. అనంతరం వేద మంత్రాలతో కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు కళ్యాణాన్ని తిలకించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు, చైర్మన్ మంతెన రామ్ కుమార్ రాజు, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు కూటమి నాయకులు భక్తులు పాల్గొన్నారు.





# ఆంధ్రజ్యోతి విలేఖరి జగన్మోహన్ రెడ్డి పై హత్యకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

**ఏపీయూడబ్ల్యూజే తుగ్గలి మండల అధ్యక్షులు విజయ్**

**ఉపాధ్యక్షుడు బసినేపల్లి శేఖర్**

**తుగ్గలి ఏప్రిల్ 29 (వజ్ర భారతి న్యూస్) :** చిత్తూరు జిల్లాలోని వీ.కోట ఆంధ్రజ్యోతి విలేఖరి జగన్మోహన్ రెడ్డి ను హత్య చేసిన దుండగులను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని ఏపీయూడబ్ల్యూజే తుగ్గలి మండల అధ్యక్షులు విజయ్,ఉపాధ్యక్షుడు బసినేపల్లి శేఖర్, కమిటీ సభ్యులు బుధవారం రోజున తుగ్గలి తహసిల్దార్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పాత్రికేయులు మాట్లాడుతూ ఆంధ్రజ్యోతి విలేకరి కొంతమంది దుండగులు అతి దారుణంగా హత్య చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని,హత్యకు పాల్పడిన వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని వారు తెలియజేశారు.అదేవిధంగా ఇలాంటి దాడులను అరికట్టడానికి జర్నలిస్టుల సంక్షేమం కొరకు ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని వారు తెలియజేశారు.అలాగే హత్యకు గురైన జగన్మోహన్ రెడ్డి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని పాత్రికేయులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే తుగ్గలి మండల కమిటీ సభ్యులు నాగేంద్ర,ఇమాములు, భార్గవ్,దేవరాజు,హనుమంతు తదితరులు పాల్గొన్నారు.


# ఆర్టీసీలో 24 మందికి కండక్టర్ ఉద్యోగాలు

**అభ్యర్థులకు నియామక ఉత్తర్వులు అందజేసిన కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్.సిరి**



**కర్నూల్ ఏప్రిల్ 29, వజ్రభారతి ( కర్నూల్ జిల్లా ఇంచార్జి పద్మావతి ) :** ఏపీఎస్ఆర్టీసీ లో కారుణ్య నియామకాల కింద 24 మందికి కండక్టర్ ఉద్యోగాలు లభించాయి. కర్నూలు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి బుధవారం కలెక్టరేట్లో అభ్యర్థులకు నియామక ఉత్తర్వులు అందజేశారు. ఉద్యోగాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమె సూచించారు. కష్టపడి పనిచేస్తే పదోన్నతులు లభిస్తాయని తెలిపారు. తమకు ఉపాధి కల్పించినందుకు అభ్యర్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# వివాహ వేడుకకు హాజరైన బీజేపీ పార్టీ కర్నూల్ జిల్లా అధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణ.



**ఆలూరు ఏప్రిల్ 29,వజ్రభారతి ( కర్నూల్ జిల్లా ఇంచార్జి పద్మావతి):** ఆలూరు అసెంబ్లీ బీజేపీ సీనియర్ నాయకులు తిమ్మప్ప కుమారుడి వివాహ వేడుకలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ పార్టీ కర్నూల్ జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ , నవీన్, యువ రాజు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువకులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**భైంసా ఏఎస్పీ సాయి కిరణ్**




**లోకేశ్వరం వజ్రభారతి న్యూస్ ఏప్రిల్ 29 జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం ధర్మోరా గ్రామంలో నిర్మల్ పోలీస్ గాంజా గస్తీ పై అవగాహనా సధస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భైంసా ఏఎస్పీ పత్తిపాక సాయి కిరణ్ మాట్లాడుతూ యువత మత్తుకు బానిస అయ్యి, బంగారు భవిష్యత్ ను నాశనం చేసుకుంటున్నారని గ్రామంలో ఉన్న పెద్దలు తమ బాధ్యతగా స్వీకరించి యువతకు మార్గదర్శకం కావాలని, రాబోయే తరానికి మంచి మార్గాలు చూపాలని కోరారు.ఈ సందర్బంగా ముధోల్ సీఐ రవీందర్ నాయక్ మాట్లాడుతూ యువకులు పెడతోవ పట్టకుండా ఉండాలని గ్రామంతో మొదలుకొని దేశ భవిష్యత్తు మీ చేతిలో ఉందని కల్లుకి, గంజాయి, గుట్కాలకు బానిసయ్యి మంచి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో లోకేశ్వరం ఎస్ఐ జీ. అశోక్ గ్రామస్థులు, యువకులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూర్చేందుకే డీజిల్ పెట్రోల్ ఇబ్బందులు

## రైతులను, ఆటో, లారీ డ్రైవర్లను ఇబ్బందులకు గురి చేసి చంద్రబాబు ప్రభుత్వం కాంట్రాక్టర్లకు కొమ్ము కాస్తుంది

**తణుకు, వజ్రభారతి, ఏప్రిల్ 29:** బడా బాబులకు లబ్ధి చేకూర్చే క్రమంలో డీజిల్ సంక్షోభాన్ని సృష్టించి ప్రజల నడ్డివిరిచే విధంగా చంద్రబాబు సర్కారు కుట్రలు చేసి రైతాంగాన్ని, ఆటో డ్రైవర్లు, కార్మికులను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేసిందని మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. కమర్షియల్ డీజిల్ వినియోగించాల్సిన కాంట్రాక్టర్లకు ప్రజలు వినియోగించే బంకుల ద్వారా డీజిల్ ఇప్పించి నాలుగు రోజులపాటు బంకుల వద్ద పడిగాపులు పడేలా చేసిందని విమర్శించారు. తణుకు వైఎస్సాం సీపీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంట్రాక్టర్లకు భారీగా లబ్ధి చేకూర్చేందుకు ప్రజలు వినియోగించే రిటైల్ బంకుల డీజిల్ను మళ్లించి నాలుగురోజులపాటు అమాయక ప్రజానీకాన్ని బంకుల చుట్టూ తిప్పి చోద్యం చూసిందని మండిపడ్డారు. వరి పంట కోతలకు వచ్చి కోతలకు ఉపయోగించే యంత్రాలకు అవసరమైన డీజిల్ను అందకుండా చేసిందని, ఆటోలను నమ్ముకుని ఉపాధి పొందుతున్న ఆటో డ్రైవర్లను రోడ్డుపాలు చేసిందని, లారీ డ్రైవర్లు ఇలా డీజిల్ ఆధారిత వ్యవస్థలన్నిటినీ ఇబ్బందులకు గురిచేసి చంద్రబాబు సర్కారుకు అవసరమైన పది మంది కాంట్రాక్టర్లకు కొమ్ము కాసిందని దుయ్యబట్టారు. ఒకవైపు ఆకాశం బాగోలేక మరొకపక్క డీజిల్ దొరక్క రైతాంగం వరికోతల్లో పొలం దగ్గర ఒకరు, డీజిల్ కూపన్లకోసం రెవెన్యూ కార్యాలయాలకు మరొకరు, బంకుల వద్ద కొందరిని ఏర్పాటుచేసుకుని నానాయాతన పడ్డారని, కానీ ముఖ్యమంత్రి నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు సైతం డీజిల్ కొరత లేదని భింకాలు పోయారని మరి బంకుల వద్ద క్యూలో ఉన్న రైతులు కనబడలేదా అని నిలదీశారు.




**దేశంలో ఎక్కడా లేని కొరత ఏపీలో...**

దేశంలోని కర్ణాటక, తమిళనాడు, ఒడిశ్శా, మహారాష్ట్ర, తెలంగాణ ప్రాంతాల్లో ఎక్కడా లేని డీజిల్ సమస్య ఆంధ్రప్రదేశ్లో తలెత్తడంతో పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాల మేరకు ఎంపీ అవినాష్ రెడ్డి ఢిల్లీలో సెంట్రల్ సీఎస్ను కలిసిన తరువాత అసలు రహస్యం బట్టబయలైందని స్పష్టం చేశారు. రూ. 153 కమర్షియల్ డీజిల్ స్థానంలో కాంట్రాక్టర్లకు రూ. 95 రిటైల్ డీజిల్ను ఇప్పించాలంటూ ఏపీ సివిల్ సప్లైస్ కమిషనర్ కేంద్రానికి లెటర్ రాశారని అందుకే ఈ సంక్షోభం వచ్చిందని, అయితే అలా కుదరదని అది విరుద్ధమని సీఎస్ తెలిపారన్నారు. ప్రజల బతుకుదెరువుపై దెబ్బకొట్టి పది మంది కాంట్రాక్టర్ల కోసం కోట్లాదిమంది రైతులు, ఆటో డ్రైవర్లు, కార్మికులను మండుటెండలో హింసించారని విమర్శించారు.

**సీఎం శీర్యస్ అంటూ...**

డీజిల్ కొరతపై సీఎం శీర్యస్ అంటూ పచ్చమీడియాలో పచ్చరాతలు వండి వార్చారని మండిపడ్డారు. రైతులు, ఆటో డ్రైవర్లు రోడ్డెక్కి అరుస్తున్నా కొరత లేదంటే వీళ్లని ఏమనాలని ప్రశ్నించారు. డీజిల్ ఆధారితంగా నడిచే వ్యవస్థలన్నిటినీ నాలుగు రోజులపాటు నలిపేశారని విమర్శించారు. చంద్రబాబు సర్కారు రెడ్బుక్ రాజ్యాంగానికి పోలీసులు సైతంఅలవాటు పడ్డారని, శాంతిభద్రతలకు ప్రాధాన్యతనివ్వకుండా ఉన్నారని అన్నారు. దీంతో రాష్ట్రంలో హింస, దాడులు పెరిగిపోయాయని, శ్రీగంధం చెట్ల కోసం పత్రికలో కథనాలు రాశారని చిత్తూరి జిల్లా వి.కోట ఆంధ్రజ్యోతి విలేకరి జగన్మోహన్రెడ్డిని అత్యంత కిరాతకంగా చంపేశారని ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసు వ్యవస్థ సక్రమంగా ఉంటే ఇలాంటి దాడులు జరగవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మారిశెట్టి శేషగిరి, లీగల్సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి వెలగల సాయిబాబారెడ్డి, నియోజకవర్గ మహిళాధ్యక్షురాలు మెహర్ అన్సారీ, నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షుడు గెల్లా జగన్, ఎస్సీసెల్ తణుకు పట్టణ అధ్యక్షుడు పెనుమాల రాజేష్, పార్టీ టీచర్స్ వింగ్ అధ్యక్షుడు ఎస్వీ జాకబ్ బాబు పాల్గొన్నారు.

# జిల్లాలో సాధారణ స్థితికి చేరుకున్న పెట్రోల్ బంకులు

**డీజిల్ కొరత పూర్తిగా నివారణ**



**భీమవరం: వజ్రభారతి, ఏప్రిల్ 29:** జిల్లాలో గత కొన్ని రోజులుగా తలెత్తిన డీజిల్ కొరత సమస్యను సమర్థవంతంగా ఎదుర్కొని, ప్రస్తుతం పరిస్థితిని పూర్తిగా సాధారణ స్థితికి తీసుకువచ్చినట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. గత నాలుగు రోజులుగా జిల్లా వ్యాప్తంగా కలెక్టర్ స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, పెట్రోల్ బంకుల పరిస్థితిని సమీక్షించారు. ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో నిరంతరం సమన్వయం కొనసాగిస్తూ, సరఫరా వ్యవస్థను మెరుగుపరచడానికి అవసరమైన చర్యలు చేపట్టారు. ఈ చర్యల ఫలితంగా జిల్లాలో ఎక్కడా కూడా డీజిల్ కొరత లేకుండా పరిస్థితి పూర్తిగా నియంత్రణలోకి వచ్చింది. జిల్లాలో మొత్తం 165 పెట్రోలు బంకులు ఉండగా, బుధవారం నాటికి అందులో పెట్రోల్ నిల్వలు 759.12 కిలో లీటర్లు (7,59,012 లీటర్లు), డీజిల్ నిల్వలు 488.826 కిలో లీటర్లు (4,88,826 లీటర్లు) అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అదనపు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆయిల్ కంపెనీల ద్వారా మరింత సరఫరా కోసం పెట్రోల్ 694 కిలో లీటర్లు, డీజిల్ 1,243 కిలో లీటర్లకు ఇండెంట్లు పంపినట్లు వెల్లడించారు. ప్రస్తుతం జిల్లాలో ఎక్కడా డీజిల్ కొరత లేకపోవడంతో, రైతులకు ముఖ్యంగా వరి కోతల కోసం వినియోగించే హార్వెస్టింగ్ యంత్రాలకు ఎటువంటి ఇబ్బందులు లేవని కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే ఆక్వా రంగానికి సంబంధించిన కార్యకలాపాలకూ డీజిల్ సరఫరా నిరాటంకంగా కొనసాగుతోందని తెలిపారు. డీజిల్ కొరత కారణంగా వ్యవసాయ కార్యకలాపాలు ప్రభావితమవుతాయనే ఆందోళన అవసరం లేదని పేర్కొంటూ, జిల్లాలో ఎక్కడా వరి కోతలు నిలిచిపోలేదని తెలిపారు. పరిస్థితి పూర్తిగా సాధారణ స్థితికి చేరుకున్నందున ప్రజలు ఆందోళన చెందకుండా, తమ అవసరాల మేరకు మాత్రమే పెట్రోల్, డీజిల్ కొనుగోలు చేయాలని సూచించారు. జిల్లా ప్రజలు ఎప్పటిలాగే ఆయిల్ వినియోగంలో సాధారణ విధానాన్ని కొనసాగించాలని, అనవసరంగా నిల్వలు చేసుకోవడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.



# యూజీ 4వ సెమిస్టర్ పరీక్షల్లో 13 మంది విద్యార్థులు డీబార్ చేసినట్లు తెలిపిన... వైస్ ఛాన్సలర్ ఆచార్య వెంకట బసవరావు

**కర్నూల్ ఏప్రిల్ 29, వజ్రభారతి ( కర్నూల్ జిల్లా ఇంచార్జి పద్మావతి ) :** కర్నూల్ లోని రాయలసీమ యూనివర్సిటీ పరిధిలో బుధవారం జరిగిన యూజీ 4వ సెమిస్టర్ పరీక్షల్లో మాస్ కాపీయింగ్ కి పాల్పడిన 13 మంది విద్యార్థులను డీబార్ చేసినట్లు వైస్ ఛాన్సలర్ ఆచార్య వెంకట బసవరావు తెలిపారు. వీరిలో ఓర్వకల్లు జెడ్పీ పాఠశాల కేంద్రంలో ఎనిమిది మంది, డోన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముగ్గురు, వైష్ణవి కళాశాలలో ఒకరు, నంద్యాల శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో ఒకరు ఉన్నట్లు ఆయన వెల్లడించారు.

# ఏ.పి.ఓ రామకృష్ణ పై తక్షణమే చర్యలు తీసుకొని విధుల నుండి తొలగించాలి

**పాతికేయులపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన ఏ.పి.ఓ రామకృష్ణ**

**ఏపీయూడబ్ల్యూజే తుగ్గలి మండల కమిటీ డిమాండ్**

**తుగ్గలి ఏప్రిల్ 29 (వజ్ర భారతి న్యూస్) :** మండల వ్యాప్తంగా ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అవినీతిపై కథనాలు రాసిన పాత్రికేయులపై ట్రాక్టర్ తో గుద్ది,గడ్డపారతో పొడిచి దాడి చేయండని అనుచిత వ్యాఖ్యలు చేసిన తుగ్గలి మండల ఏపీఓ రామకృష్ణ పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని తుగ్గలి మండల ఏపీయూడబ్ల్యూజే నాయకులు తుగ్గలి తహసిల్దార్ రవి కు వినతీపత్రం సమర్పించారు. అనంతరం తుగ్గలి పోలీస్ స్టేషన్ బుధవారం ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా పాత్రికేయులు మాట్లాడుతూ పాత్రికేయులపై ఇలాంటి వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, పాత్రికేయుల సంక్షేమం కొరకు ప్రత్యేక చట్టాన్ని తీసుకొని వచ్చి జర్నలిస్టులపై ఎలాంటి దాడులు జరగకుండా రక్షణ కల్పించాలని వారు కోరారు. నేటి నుండి తుగ్గలి మండల పరిధిలోని గల పాత్రికేయులపై ఏమైనా దాడులు జరిగితే ఏపీవో రామకృష్ణ పూర్తి బాధ్యత వహించాలని తెలిపారు. జర్నలిస్టులపై ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరి కాదని మండలంలోని ప్రజలు ఏ గొడవలు లేకుండా ప్రశాంతంగా జీవిస్తున్నారని ఇలాంటి తరుణంలో ఏ.పి.ఓ గొడవలు సృష్టించే విదంగా వ్యాఖ్యలు చేయడం హత్యలకు ప్రేరేపించడం అవుతుందని తెలిపారు. ఇలాంటి వ్యాఖ్యలు చేసిన ఏ.పి.ఓ రామకృష్ణ పై తక్షణమే చర్యలు తీసుకొని విదులనుండి తొలగించాలని డిమాండ్ చేశారు.లేని యెడల మండలంలో నూతన గొడవలకు ఆజ్యం పోసిన అధికారిగా





నిలోచిపోతాదన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే తుగ్గలి మండల కమిటీ సభ్యులు మురళీమోహన్ రెడ్డి, విజయ్, బసినేపల్లి శేఖర్,నాగేంద్ర, ఇమాములు,భార్గవ్,దేవరాజు హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



# భూమి వివాదాలపై వేగంగా చర్యలు

### నోటీసులు అందుకున్న రైతులు విచారణకు హాజరు



**అమడగూరు,వజ్రభారతి,ఏప్రిల్,29:** అమడగూరు మండలంలో పెండింగ్‌లో ఉన్న భూమి వివాదాల పరిష్కారానికి అధికారులు కసరత్తు ప్రారంభించారు.మండల పరిధిలోని అమడగూరు,పూలుకుంటపల్లి, తుమ్మల ,చినగానపల్లి పంచాయతీలకు చెందిన రైతులు ఆర్‌డీఓ కార్యాలయానికి దరఖాస్తు చేయగా,వారికి నోటీసులు జారీ చేశారు.ఈ మేరకు బుధవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో రైతులు హాజరయ్యారు.రెవెన్యూ సిబ్బంది,కోర్టు న్యాయవాది సమక్షంలో విచారణ చేపట్టి,ప్రతి రైతు సమస్యను విడివిడిగా పరిశీలించారు.భూములపై ఉన్న వివాదాలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు.నోటీసులు అందుకున్న రైతులు తమ భూములకు సంబంధించిన పత్రాలు,పాసుబుక్కులు తప్పనిసరిగా సమర్పించాలని సూచించారు.నూతన చట్టం ప్రకారం భూములను సమగ్రంగా సర్వే చేసి,ఖచ్చితమైన సరిహద్దులను గుర్తించి (మార్కింగ్) హక్కుదారులకు అప్పగించే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తామని వెల్లడించారు.ఈ విచారణకు సుమారు 50 మంది రైతులు హాజరై తమ సమస్యలను వివరించారు.కార్యక్రమం ద్వారా భూమి వివాదాల పరిష్కారానికి మార్గం సుగమమవుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ మారుతి ప్రకాష్,ఆర్డీఓ,రెవెన్యూ,అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలి

### ఈజీఎస్ పనులను పరిశీలించిన టీప రాజు,గ్రామ సర్పంచ్ మధు ప్రీతీ



**బాసర వజ్రభారతి న్యూస్ ఏప్రిల్ 29 జిల్లా స్టాఫ్ రిపోర్టర్** నిర్మల్ జిల్లా బాసర మండలం కీర్గుల్( కె ) గ్రామంలో ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని టీప రాజు సూచించారు. బుధవారం స్థానిక సర్పంచ్ మలేగాం మధు ప్రీతి,సురేష్, వాడు మెంబర్ ఉపాధి హామీ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ జాబ్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికీ ఉపాధి హామీ పనులు కల్పించాలని అధికారులను ఆదేశించారు, కూలీలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కోప్లే నాగనాథ్, ఫీల్డ్ ఆఫీసర్ శంకర్,వార్డ్ మెంబర్స్, ఉపాధి హామీ సిబ్బంది, కూలీలు ఉన్నారు.

# చెన్నారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ చైర్మన్ జామున మాధవ రెడ్డి




**వజ్ర భారతి న్యూస్ ఏప్రిల్ 29 జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి మండల పరిధిలో చెన్నారం గ్రామపంచాయతీ పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రంన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ జామున మాధవ రెడ్డి ప్రారంభించడం జరిగింది, ఈ కార్యక్రమంలో టి పి సి సి సభ్యులు,మాజీ బిఎస్సిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి మార్కెట్ చైర్మన్ జామున మాధవ రెడ్డి లు ఈ సందర్భంగా మాట్లాడుతూ వాటిని ఇక్కడి నుంచి మిల్లు లకు ఎత్తే విధంగా చూడాలని అకాల వర్షాలను దృష్ట లో ఉంచుకొని ధాన్యాలు తరలించాలని కోరడం జరిగింది, అదేవిధంగా రైతుల కూడా అధికారులకు వ్యవసాయ శాఖ అధికారి కి అందరికీ సహకరించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా చేయాలని కోరడం జరిగింది వారితో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుధాకర్ చెన్నారం సర్పంచ్ తుల్సి రామ్ నాయక్ అంబోతు తండా సిగ్నిసుక్య గన్య నాయక్ తండ సర్పంచ్ రామావత్ గోగి గుర్రపు తండా సర్పంచ్ సేవా నాయక్ గంజిలాల్ తండా సర్పంచ్ రాము నాయక్ మాజీ ఎంపీటీసీ లాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు హత్యను ఖండిస్తూ తాడేపల్లిగూడెంలో భారీ ధర్నా






**తాడేపల్లిగూడెం, వజ్రభారతి, ఏప్రిల్ 29:** జర్నలిస్ట్ జగన్మోహన్ రెడ్డి హత్యకు పాల్పడిన నిందితులను, హత్యకు కారకులైన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం లో జర్నలిస్టులు బుధవారం ధర్నా చేపట్టారు. ఎ.పి.యు.డబ్ల్యు.జే. పశ్చిమగోదావరి జిల్లా శాఖ,తాడేపల్లిగూడెం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయం వద్ద, ఎమ్మార్వో కార్యాలయం వద్ద భారీ ధర్నా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న జర్నలిస్టులు ఆంధ్రజ్యోతి జర్నలిస్టు జగన్ మోహన్ రెడ్డి హంతకులను వెంటనే అరెస్ట్ చేయాలని, జర్నలిస్టులపై దాడులను అరికట్టాలని, జర్నలిస్టుల భద్రతకు ఒక ప్రత్యేక చట్టం చేయాలని, పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ధర్నానుద్దేశించి ఐ.జే.యూ. సెక్రెటరీ జనరల్ డి. సోమసుందర్ మాట్లాడుతూ ఆంధ్రజ్యోతి జర్నలిస్టు జగన్ మోహన్ రెడ్డి పాశవిక హత్య జరిగిన తీరు రాష్ట్రంలోనే కాకుండా దేశం మొత్తం మీద జర్నలిస్టులలో భయాందోళనలు రేకెత్తించాయన్నారు. హత్యకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు రోడ్ల మీదకు రావడాన్ని ప్రభుత్వం గమనించాలని సూచించారు. ఎర్రచందనం స్మగ్లింగ్ కేసులలో నిందితునిగా ఉన్న ఒక రౌడీ షీటర్ ఈ హత్యకు పాల్పడటం చూస్తుంటే, దీని వెనుక ఏదో కుట్ర కూడా ఉన్నట్లు అనుమానం కలుగుతోందని అన్నారు. హత్యపై లోతైన ఉన్నతస్థాయి దర్యాప్తు జరగాలని, నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై దాడుల నివారణకు గతంలో రాష్ట్ర స్థాయిలో హై పవర్ కమిటీ, జిల్లా స్థాయిలో దాడుల నివారణా కమిటీలు ఉండేవని, రాష్ట్ర విభజన అనంతరం పక్కన పెట్టిన ఆ కమిటీలను వెంటనే పునరుద్ధరించాలని డి.సోమసుందర్ డిమాండ్ చేశారు. జర్నలిస్టుల భద్రతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఇలాంటి చట్టం అవసరమని ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సిఫార్సు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.ఎ.పి.యు.డబ్ల్యు.జే. జిల్లా కార్యదర్శి గజపతి వరప్రసాద్ మాట్లాడుతూ చిత్తూరు జిల్లా వెంకటగిరి కోట గ్రామంలో గత ఇరవయ్యేళ్లుగా ఆంధ్రజ్యోతి విలేకరిగా పని చేస్తున్న జగన్ మోహన్ రెడ్డి ఉదయం నడక కోసం మరో పాత్రికేయ మిత్రునితో కలిసి వెళు తుండగా నిందితులు క్రూరంగా దాడిచేసి హతమార్చారని అన్నారు. హత్య వెనుక చందనం స్మగ్లర్ల ప్రమేయం ఉన్నట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని అన్నారు. అభివృద్ధికి బ్రాండ్ ఇమేజి రావాల్సిన రాష్ట్రంలో ఒక జర్నలిస్టుకే భద్రత లేకపోవడం రాష్ట్రానికి చెడ్డపేరు తెస్తుందని ఆయన అన్నారు. ఆంధ్రజ్యోతి ఎడిషన్ ఇన్ ఛార్జ్ డి.రామకృష్ణ మాట్లాడుతూ వాస్తవాలను వెలుగులోకి తెచ్చే జర్నలిస్టులపై దాడి జరగడం, హత్యలకు పాల్పడడం ప్రజాస్వామ్య సమాజానికి తీరని హాని చేస్తుందని అన్నారు. జర్నలిస్టులపై తరచూ దాడులు జరగడం వల్ల ప్రశ్నించే గొంతులు లేకుండా పోతాయని అన్నారు. వెంటనే నిందితులను అరెస్టు చేయాలని కోరారు. ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలడుగు సతీష్ , ప్రెస్ క్లబ్ పూర్వాధ్యక్షుడు చిక్కాల రామకృష్ణ, యూనియన్ జిల్లా కార్యవర్గ సభ్యుడు కొలాటి మోషేబాబు, ఎఐటియుసి ఏరియా కమిటీ అధ్యక్షుడు ఓసూరి వీర్రాజు తదితరులు మాట్లాడుతూ జర్నలిస్ట్ హత్యను తీవ్రంగా ఖండించారు. నిరంతరం ప్రజల్లో తిరిగే జర్నలిస్టుల భద్రతకు ముప్పు ఏర్పడటం మంచిది కాదని అన్నారు. జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక చట్టం తీసుకు రావాల్సిన అవసరాన్ని వారు నొక్కి చెప్పారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం అధికారి పోతురాజు కు వినతిపత్రం అందచేశారు. ఆ తర్వాత తాసిల్దార్ కార్యాలయం వరకూ ప్రదర్శనగా వెళ్ళి తహశీల్దార్ తలారి రాజా రాజేశ్వరికి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ పూర్వాధ్యక్షులు చిట్యాల రాంబాబు, అడపా మాణిక్యాలరావు, పూర్వ కార్యదర్శి మైలవరపు రవికిరణ్, సీనియర్ పాత్రికేయులు షేక్ ఖాదర్ మొహీద్దీన్, తేతలి గంగాధరరెడ్డి, చిట్యాల రాంబాబు, రొక్కం కిషోర్, యద్దనపూడి సుబ్బారావు, వానపల్లి పుండరీకాక్షుడు, పెద్దోజు మురళీ, కొడమంచిలి ఆశీర్వాదరావు, జి. ఎం.రాజు, శంకర్, కళింగ లక్ష్మణరావు , చింతకాయల దొరబాబు, శీలి మహేష్, కాసాని వెంకటరత్నం, గంటా శివ, మాడెం సతీష్, డోలా కళ్యాణ్, ప్రభుకిరణ్, సురగాల రాంబాబు, చిట్రోజు కృష్ణ , జయకృష్ణ, ఎం. కమల్ కుమార్, పాల్గొన్నారు. ఎఐటియుసి నాయకులు తాడికొండ శ్రీనివాసరావు, కొడమంచిలి చంద్రరావు, నాగరాజు , కాటమరాజు, పలువురు బ్యాంకు ఉద్యోగులు హాజరై ధర్నాకు మద్దతు ప్రకటించారు.

# జిల్లా కలెక్టర్ చొరవతో జిల్లాలోని బీసీ, ఎస్సీ బాలికల వసతి గృహాలకు సోలార్ లైట్లు ఏర్పాటు

### భీమవరం సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్ కాలేజీ బాలికల వసతి గృహంలో సోలార్ లైటింగ్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

### విద్యార్థినులు బాగా చదివి క్యాంపస్ సెలక్షన్స్‌లో ఉద్యోగాలు సాధించాలని సూచన





**భీమవరం: వజ్రభారతి, ఏప్రిల్ 29:** భీమవరం పట్టణంలోని రైతు బజార్ సమీపంలో ఉన్న సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్ కాలేజీ గర్ల్స్ వసతి గృహాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో ఇటీవల జిల్లా కలెక్టర్ చొరవతో రెండు వసతి గృహాల్లో ఏర్పాటు చేసిన 10 సోలార్ లాంపుల పనితీరును పరిశీలించారు. సోలార్ లైటింగ్ వ్యవస్థ గురించి విద్యార్థినులను అడిగి తెలుసుకోగా, వెలుతురు సరిపడా ఉండి ఎలాంటి ఇబ్బందులు లేవని వారు తెలిపారు. అవసరమైన మార్పులు లేదా సవరణలు ఉంటే వెంటనే తెలియజేయాలని సూచించారు. అనంతరం వసతి గృహంలోని స్టోర్ రూమ్‌ను పరిశీలించిన కలెక్టర్, అక్కడ ఉన్న పెద్ద మొత్తంలో నిల్వలను గమనించి వివరాలు తెలుసుకున్నారు. రాబోయే విద్యాసంవత్సరానికి అవసరమైన దుప్పట్లు, జంఖానాలు ముందుగానే అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు. వంటశాలను పరిశీలించిన అనంతరం, ఆర్వో ప్లాంట్ వద్ద త్రాగునీటి సౌకర్యాన్ని సమీక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు త్రాగునీటి కోసం ఒకే కొళాయి ఉండటం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. దీనిపై స్పందించిన కలెక్టర్, ఇప్పటికే ఉన్న నీటి కనెక్షన్‌కు అదనంగా మరో కొళాయి ఏర్పాటు చేయాలని, మున్సిపల్ కమిషనర్‌తో సమన్వయం చేసుకుని వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత సోషల్ వెల్ఫేర్ అధికారిని ఆదేశించారు. తదుపరి విద్యార్థినులతో ప్రత్యక్షంగా మాట్లాడిన జిల్లా కలెక్టర్, వారు తమ చదువుపై మరింత దృష్టి పెట్టాలని సూచించారు. గత సంవత్సరాల్లో ఈ కళాశాలకు చెందిన విద్యార్థులు క్యాంపస్ ఇంటర్వ్యూల ద్వారా మంచి ఉద్యోగాలు సాధించిన విషయాన్ని ప్రస్తావిస్తూ, వారిని ఆదర్శంగా తీసుకుని మీరూ కృషి చేసి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని హితవు పలికారు. జిల్లాలో ఉన్న మెత్తం 33 బీసీ, ఎస్సీ బాలిక వసతి గృహాలకు మాత్రమే 80 సోలార్ లైట్లు సిఎస్ఆర్ ఫండ్స్ తో జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా సామాజిక సంక్షేమ శాఖ అధికారి ఎ.వి అరుణ కుమారి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఏ.వి. సూరిబాబు, వసతి గృహ సంక్షేమ అధికారి సిహెచ్.భానుమణి తదితరులు పాల్గొన్నారు.




# వేసవి వేడిలో ప్రజలకు ఉపశమనం

### బీరంగూడలో చలివేంద్రం ప్రారంభించిన కాట శ్రీనివాస్ గౌడ్

**పటాన్ చెరువు వజ్ర భారతి న్యూస్ ఏప్రిల్ 29 రాష్ట్ర బ్యూరో (డా.ఏర్పుల శ్రీనివాస్):** పటాన్చెరువు తాలూకా బీరంగూడ డివిజన్ పరిధిలోని ఐక్యత హోమ్స్ వద్ద, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, తీవ్ర వేసవి పరిస్థితుల్లో ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించడం ఎంతో అవసరమని తెలిపారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు ప్రజలకు ఉపశమనాన్ని అందించడమే కాకుండా,సమాజంలో సేవా భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



# పక్కగా జనగణన జరగాలి

### సజావుగా ధాన్యం కొనుగోలు జరగాలి: జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

మెదక్ జిల్లా వజ్రభారతి న్యూస్ ఏప్రిల్ 29 జిల్లా రిపోర్టర్ (బి.మహేందర్):పక్కాగా జనగణన జరగాలని,ధాన్యం సేకరణ సజావుగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ నగేష్ సిబ్బందికి సూచించారు. బుధవారం నిజాంపేట మండల కేంద్రంలో జనగణన తీరును డోర్ టు డోర్ తిరిగి పరిశీలించారు.అనంతరం ఫ్యాక్స్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నాగేష్ మాట్లాడుతూ.. జనగణను పూర్తిస్థాయిలో నిర్వహించి ప్రజల నుంచి పూర్తి సమాచారాన్ని రాబట్టాలని, జనగణనలో ప్రజలందరినీ భాగస్వామ్యం చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ఫ్యాక్స్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి తూకం ప్రక్రియను పరిశీలించారు. సరిగా తూకం వేయాలని, సజావుగా ధాన్యం కొనుగోలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.





# ఆలూర్ రైతు ఆక్రందన

## భూ కబ్జాదారుల గుప్పిట్లో పేదవాడి బ్రతుకు


- వ్యవస్థల నిర్లక్ష్యానికి బలైపోతున్న సామాన్యుడు..!
- సామాజికబహిష్కరణ పేదరైతుపైఅగ్రవర్ణాల పెత్తనం
- పంటను కోస్తే చంపుతామని బెదిరింపులు..!
- కలెక్టరేట్ ముందే బలవన్మరణానికి సిద్ధపడ్డ అన్నదాత శ్రీధర్
- రక్షించిన పోలీసులు.. కానీ న్యాయం ఎక్కడ..?
- భూ కబ్జాదారుల వెనుక ఉన్న అదృశ్య శక్తులెవరు..?
- పోలీస్ నిఘా పరిశోధనలో బయటపడ్డ సంచలన నిజాలు..!

**నిర్మల్ జిల్లాలో మరోసారి భూ దందాలు బలైపోతున్న సామాన్యుడి ఆవేదనను కలెక్టరేట్ కార్యాలయం సాక్షిగా ప్రపంచానికి చాటిచెప్పాయి. సారంగాపూర్ మండలం ఆలూర్ గ్రామానికి చెందిన గజ్జల శ్రీధర్ అనే సామాన్య రైతు,బుధవారం జిల్లా కలెక్టరేట్ వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేయడం జిల్లావ్యాప్తంగా సంచలనం సృష్టించింది.**

కేవలం తనకున్న కొద్దిపాటి భూమిని కాపాడుకోవాలని అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడం, మరోవైపు ఊరిలో పెద్ద మనుషులుగా చలామణి అవుతున్న వారు తనను సామాజికంగా వెలివేసి ఇబ్బందులకు గురిచేస్తుండటంతో, చావే శరణ్యమని భావించి ఈ దారుణ నిర్ణయం తీసుకున్నట్లు బాధితుడు రాసిన లేఖ స్పష్టం చేస్తోంది. చేతికి వచ్చిన పంటను నోటికి అందకుండా చేస్తున్న కబ్జాదారుల ఆగడాలను భరించలేక, తన గోడును వినేవారే లేరని అన్నదాత కలెక్టరేట్ మెట్లపై కన్నీరు మున్నీరు కావడం చూసిన వారందరినీ కలిచివేసింది.?బాధితుడు శ్రీధర్ రాసిన లేఖను క్షేత్రస్థాయి పరిస్థితులను " వజ్రభారతి " లోతుగా విశ్లేషించగా,ఈ వ్యవహారం వెనుక భయంకరమైన సామాజిక వివక్ష,ఆధిపత్య పోరు ఉన్నట్లు వెల్లడైంది. గ్రామానికి చెందిన కడ్తాల్ గంగారెడ్డి (పోశెట్టి గంగారెడ్డి),అతని వర్గీయులు బాధితుడి భూమిపై కన్నేసి, అది తమదంటూ వివాదం సృష్టించడమే కాకుండా, అందులో సాగు చేసిన మొక్కజొన్న, వరి పంటలను కోయనివ్వకుండా అడ్డుకుంటున్నారు. కేవలం భూమి కోసమే కాకుండా, బాధితుడు వారి మాట వినడం లేదనే కోపంతో ఊరిలో ఎవరు కూడా అతనితో మాట్లాడకూడదని, అతని కుటుంబానికి ఎవరూ సహకరించకూడదని 'సామాజిక బహిష్కరణ' విధిస్తూ అరాచకానికి పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. ఒక సామాన్య రైతును తన సొంత ఊరి నుండి గెంటేసేలా కుట్రలు పన్నడం, అతనికున్న



ఏకైక ఆధారాన్ని లాక్కోవాలని చూడటం ఆధునిక కాలంలో అతిపెద్ద నేరంగా పరిగణించాలి.?ఈ ఘటన జరిగిన సమయంలో కలెక్టరేట్ వద్ద విధుల్లో ఉన్న పోలీసులు సిబ్బంది వెంటనే స్పందించి రైతును అడ్డుకుని ఆసుపత్రికి తరలించడంతో పెను ప్రమాదం తప్పింది. అయితే, బాధితుడిని రక్షించడం ఒక్కటే పరిష్కారం కాదని, అతనికి ప్రాణహాని కలిగించేలా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. పచ్చని పంటను నేలపాలు చేస్తున్న కబ్జాదారులపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని, భూ వివాదాన్ని తక్షణమే పరిష్కరించి రైతుకు భరోసా కల్పించాలని పలువురు కోరుతున్నారు. జిల్లా ఉన్నతాధికారులు కేవలం నివేదికలతో సరిపెట్టుకోకుండా, ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలోకి వెళ్లి ఇలాంటి అరాచకాలను అరికట్టకపోతే మరికొందరు రైతులు బలైపోయే ప్రమాదం ఉందని " వజ్ర



భారతి " హెచ్చరిస్తోంది. చట్టం తన పని తాను చేసుకుపోతుందని చెప్పే మాటలు కాకుండా, రైతు ప్రాణం నిలిచేలా నిబద్ధతతో కూడిన చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

నిర్మల్ వజ్రభారతి న్యూస్ ఏప్రిల్ 29 జిల్లా స్టాఫ్ రిపోర్టర్



## పేదవారి సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



సంగారెడ్డి వజ్ర భారతి న్యూస్ ఏప్రిల్ 29 రాష్ట్ర బ్యూరో (డా.ఏర్పుల శ్రీనివాస్):సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలోని కోల్కూర్ గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు ముబారక్పూర్ స్వరూప ప్రభు ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశం టీజీఐఐసీ తూర్పు నిర్మల జగ్గారెడ్డి చేతులు మీదుగా ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ పేదవారి సొంతింటి కలను నిజం చేయడమే, తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు ముబారక్పూర్ స్వరూప సొంత ఇల్లును కట్టుకుంటామని తాము కలలో కూడా ఊహించలేకపోయామని,తమ ఆనంద భాష్పాల ద్వారా నిర్మల జగ్గారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ గడీల రామ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఒగ్గు శ్రీనివాస్, సర్పంచులు మాచిరెడ్డిపల్లి మోహన్ గౌడ్, కంబాలపల్లి సర్పంచ్ ఇందూరిబాబు, నిజాంపూర్ సర్పంచ్ సత్యనారాయణ, కోల్కూర్ నాయకులు మాణిక్ రెడ్డి, లక్ష్మారెడ్డి, ధనరాజ్, వార్డు సభ్యులు సాబీర్, సందీప్, రమేష్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

### మహిళల భద్రత - బాలల రక్షణ పై యం.ఎన్.ఆర్ మెడికల్ కళాశాలలో విస్తృత అవగాహన

### జిల్లా అదనపు కలెక్టర్ పాండు..జిల్లా అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐపిఎస్





**సంగారెడ్డి జిల్లా వజ్ర భారతి న్యూస్ ఏప్రిల్ 29 రాష్ట్ర బ్యూరో డా.ఏర్పుల శ్రీనివాస్):** ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సంగారెడ్డి యం.ఎన్.ఆర్ మెడికల్ కళాశాలలో జిల్లా పోలీసు, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్, చైల్డ్ వెల్ఫేర్ శాఖల సమన్వయంతో మహిళల భద్రత, బాలల రక్షణ, మాదక ద్రవ్యాల దుర్వినియోగం, సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి మాట్లాడుతూ,జిల్లాలో మహిళల భద్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ షీ టీమ్స్ బృందాలు విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాయని తెలిపారు.బాధిత మహిళలకు సఖీ కేంద్రం, భరోసా కేంద్రాలు అండగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.విద్యాసంస్థలు, పని ప్రదేశాలలో ఎలాంటి సమస్యలు ఎదురైనా హెల్ప్‌లైన్ నంబర్లు 100, 112, 1930, 1098 లేదా జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656772 కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.మౌనం వీడి నిర్భయంగా ముందుకు వచ్చినప్పుడే సమస్యలకు న్యాయం జరిగి,ఇతరులకు అలాంటి ఘటనలు జరగకుండా నివారించవచ్చని పేర్కొన్నారు. పోక్సో కేసులను తీవ్రంగా పరిగణిస్తూ నిందితులకు కఠిన శిక్షలు అమలు చేయబడుతున్నాయని తెలిపారు. పోక్సో చట్టం సెక్షన్ 19 ప్రకారం, కేసుకు సంబంధించిన సమాచారాన్ని అందించని వారు కూడా శిక్షార్హులవుతారని హెచ్చరించారు.సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ,విద్యావంతులే ఎక్కువగా ఈ మోసాలకు గురవుతున్నారని తెలిపారు. అత్యాశకు లోనై సైబర్ నేరగాళ్ల వలలో పడవద్దని సూచించారు."డిజిటల్ అరెస్ట్" పేరుతో గుర్తు తెలియని నంబర్ల నుండి కాల్స్ చేసి పోలీసులమని బెదిరిస్తూ మోసాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. అసలు డిజిటల్ అరెస్ట్ అనే పద్ధతి లేదని, ఏ పోలీసు అధికారులు వీడియో కాల్స్ ద్వారా విచారణ చేయరని స్పష్టం చేశారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు మొదటి గంటను "గోల్డెన్ అవర్"గా పరిగణిస్తారని, వెంటనే 1930 కు కాల్ చేయడం లేదా ఎన్ సి ఆర్ పి పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు.

మాదక ద్రవ్యాల దుర్వినియోగం సమాజానికి, ముఖ్యంగా యువతకు అత్యంత ప్రమాదకరమని తెలిపారు.మొదట సరదాగా ప్రారంభించిన ఈ అలవాటు క్రమంగా వ్యసనంగా మారి, యువత తమ జీవితంపై పట్టు కోల్పోయే పరిస్థితి వస్తుందని చెప్పారు.చదువు, కుటుంబ బాధ్యతలు, భవిష్యత్ లక్ష్యాలను విస్మరించి మత్తులో కాలం గడుపుతున్నారని అన్నారు. మాదక ద్రవ్యాలకు సంభందించిన సమాచారం ఉన్నట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 1908 లేదా జిల్లా ఎస్-న్యాబ్ నెంబర్ 8712656777 కు సమాచారం అందించాలని సూచించారు.యువత అనవసర అలవాట్లకు దూరంగా ఉండి, తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టాలని,ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించేందుకు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ అధికారి లలిత కుమారి,సిడబ్ల్యుసి సభ్యుడు వెంకటేశం,డిప్యూటీ డీఎం హెచ్ఓ నాగనిర్మల, కళాశాల ప్రిన్సిపల్ డా.శ్యామ్ కుమార్, చైల్డ్‌లైన్ ప్రతినిధి రత్నం, డీఎస్పీ సత్తయ్య గౌడ్, ఇన్స్పెక్టర్లు నాగేశ్వర్ రావు, క్రాంతి కుమార్, రవి, షీ టీమ్ ఎస్ఐ పూలభాయ్,సిబ్బంది, భరోసా సిబ్బంది పాల్గొని మహిళల భద్రత, బాలల రక్షణపై అవగాహన కల్పించారు.



## మండపం గ్రామంలో మురళీరాజు పర్యటన

**తిరగటి రాజేష్ వివాహ వేదిక లో పాల్గొన్న మురళీ కృష్ణంరాజు**

**శంఖవరం వజ్రభారతి ప్రతినిధి.ముఖే.వీరబాబు ఏప్రిల్ :- 29:** ప్రత్తిపాడు నియోజకవర్గం శంకవరం మండలం మండపం గ్రామంలో వైయస్సార్ నాయకుడు తిరగటి లోవరాజు కుమారుడు రాజేష్ వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించినప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు మరియు నరసాపురం పార్లమెంటు పరిశీలకులు మరియు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ సీనియర్ నాయకులు మండపం వైస్ సర్పంచ్ నక్క మాణిక్యం వార్డు మెంబర్ నక్క సత్తిబాబు నక్క బాబ్జి , ,సప్పా అర్జునుడు సప్పా వీరబాబు దళిత నాయకులు,పులుగు శీను ఎమ్మిలి సూరిబాబు ఒంద్రు ఏసుబాబు ,కోలా తాతబాబు ,జువ్వల దొరబాబు ,దోమలంక బాబ్జి ,దాడి పుత్రయ్య , వైయస్సార్ కుటుంబ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మండపం గ్రామంలో పర్యటించిన ముద్రగడ....

**తిరగటి రాజేష్ వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన ముద్రగడ**



**శంఖవరం వజ్రభారతి ప్రతినిధి. ముఖే.వీరబాబు ఏప్రిల్ :- 29:** ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం మండపం గ్రామంలో తిరగటి లోవరాజు కుమారుడు రాజేష్ వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి దీవించిన ప్రత్తిపాడు నియోజకవర్గ వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ రాజేష్ యొక్క వివాహ జీవితం నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నాను అని అన్నారు ఈ కార్యక్రమంలో మండపం వైస్ సర్పంచ్ నక్క మాణిక్యం నక్క బాబ్జి వార్డు మెంబర్ నక్క సత్తిబాబు సప్పా అర్జునుడు సప్పా వీరబాబు పులుగు శ్రీను ఎమ్మిలి సూరిబాబు ఒంద్రు ఏసుబాబు తదితర వై ఎస్ ఆర్ నాయకులు పాల్గొన్నారు

## స్కాలర్‌షిప్ నిధుల సమస్యకు పరిష్కారం

**అధికారులతో సమీక్షించిన డిప్యూటి సిఎం భట్టి**

హైదరాబాద్: రాష్ట్రంలోని పేద విద్యార్థులు ఎదుర్కొంటున్న స్కాలర్‌షిప్ నిధుల సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. బుధవారం ప్రజాభవన్‌లో విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన ఈ అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. గత కొంతకాలంగా సాంకేతిక కారణాలు లేదా నిధుల కొరత వల్ల ఆగిపోయిన స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే క్లియర్ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఈ సందర్భంగా మంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. 'విద్యార్థుల చదువుకు ఆర్థిక ఇబ్బందులు ఉండకూడదు. అందుకే స్కాలర్ షిప్ విషయంలో సానుకూలంగా నిర్ణయం తీసుకున్నాం. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి, అర్హులైన ప్రతి విద్యార్థికి సకాలంలో నిధులు అందేలా చూస్తాం. విద్యార్థుల సంక్షేమమే మా ప్రభుత్వ ప్రాధాన్యత. స్కాలర్‌షిప్ నిధుల విడుదల పక్రియను వేగవంతం చేసి, విద్యార్థులకు భరోసా కల్పిస్తాం' అని అన్నారు. ఈ సమావేశంలో విద్యాశాఖకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొని, ప్రస్తుత నిధుల స్థితిగతులు, పెండింగ్ దరఖాస్తుల వివరాలను డిప్యూటీ సీఎంకు వివరించారు. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా వేల సంఖ్యలో ఉన్న విద్యార్థులకు పెద్ద ఉపశమనం కలగనుంది.

## 'కూటమి అసమర్థత వల్లే ఏపీలో ఇంధన కొరత'




ఒంగోలు: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన దగ్గర నుంచి ఏ పంటకు గిట్టుబాటు ధర లేదని వైఎస్సార్‌సీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి అన్నారు. త్రోవగుంట ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ వద్ద జీపీఎస్ ఫౌండేషన్ పేరుతో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు రాయపాటి అంకయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంచినీటి చలివేంద్రాన్ని వైవీ సుబ్బారెడ్డి ప్రారంభించారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మొక్కజొన్న రైతులు పక్క రాష్ట్రం తెలంగాణాకు పోయి అమ్ముకోవాల్సిన దుస్థితి ఈ రాష్టంలో ఏర్పడిందని మండిపడ్డారు. అమరావతిలో వేల కోట్లు దోచుకోవటానికి తప్ప అమరావతిపై ప్రేమ లేదన్న వైవీ సుబ్బారెడ్డి.. కూటమి ప్రభుత్వం అసమర్ధ పాలన వలన రాష్ట్రంలో ఇంధన కొరత ఏర్పడిందని.. ఆంధ్రప్రదేశ్‌లో తప్ప ఏ రాష్ట్రంలో ఇంధన సమస్య లేదన్నారు. రాష్ట్రంలో ఇంధన కొరత వల్ల ఆక్వా రంగం పూర్తిగా దెబ్బతిందని వైవీ సుబ్బారెడ్డి అన్నారు.

# ఇసుక అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో నిర్మూలించాలి

**నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

**అక్రమ ఇసుక రవాణా వజ్రభారతి కథనానికి స్పందన**

**నిర్మల్ వజ్రభారతి న్యూస్ ఏప్రిల్ 29 జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** నిర్మల్ జిల్లాలో సాగుతున్న ఇసుక అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో నిర్మూలించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా,బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇసుక అక్రమ రవాణా సహా పలు రెవెన్యూ అంశాలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,జిల్లాలో ఇసుక అక్రమ త్రవ్వకాలు, రవాణాను అరికట్టాలన్నారు.అధికారులు ఇసుక అక్రమ రవాణాపై నియంత్రణ ఉంచాలని పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం మాత్రమే ఇసుక అమ్మకాలు జరగాలని అన్నారు. ఇసుక అక్రమ త్రవ్వకాలు, రవాణా నియంత్రణపై అలసత్వం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.భూభారతి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ కు సంబంధించి ఓటర్ ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియ పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ల్యాండ్ ఆక్విజిషన్ నాయక్వాడి జల కుమారి, సిపిఓ జీవరత్నం, ఏడి మైన్స్ హరి ప్రసాద్, ఏడి ల్యాండ్ సర్వేయర్ నరసింహ మూర్తి, తహసిల్దార్ లు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# ఉద్యోగ మేళాకు సంబంధించి గోడ ప్రతులను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**నిర్మల్ వజ్రభారతి న్యూస్ ఏప్రిల్ 29 జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** నిర్మల్ జిల్లాలోని ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, యువతకు ఉద్యోగ కల్పన కొరకు ఏర్పాటు చేసిన జాబ్ మేళా గోడ ప్రతులను జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో, బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 6వ తేదీన ఆదిలాబాద్ లో ఏర్పాటు చేయనున్న జాబ్ మేళాలో అర్హులైన నిరుద్యోగ యువత పాల్గొనవచ్చునని అన్నారు. పోస్టర్ లోని క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా లేదా, ట్ట్జూం://ఫ్ఫ్త్ర్. వశ్రీఖఅస్త్రుఖఅఖ. స్త్రశీజ. ఱఅ/జూతీఖ-ఱఖజూఖశ్రీఖఅఖ వెబ్ సైట్ ద్వారా తమ పేరును నమోదు చేసుకోవచ్చునని అన్నారు. నిరుద్యోగ యువతి, యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ గోడప్రతుల ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల మేనేజర్ నరసింహారెడ్డి, యువజన క్రీడల అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఉపాధి కల్పన అధికారి విజయలక్ష్మి, తదితరులు ఉన్నారు.



# నల్లమల అడవుల్లో అరుదైన పీకాక్ టరంటులా సాలీడు... ఏపీ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**అరుదైన పీకాక్ టారంటులా సాలీడు పరిరక్షణకు ఏపీ ప్రభుత్వం శ్రీకారం**

**నాగార్జున సాగర్ - శ్రీశైలం టైగర్ రిజర్వ్‌లో ప్రత్యేక సర్వే ప్రారంభం**

**అటవీ శాఖ, ఈస్టర్న్ ఘాట్స్ వైల్డ్‌లైఫ్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం**

**తీవ్రంగా అంతరించిపోతున్న ఈ జీవి తూర్పు కనుమలకే ప్రత్యేకం**

**సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఈ పరిరక్షణ చర్యలు**



తూర్పు కనుమలకే తలమానికమైన అరుదైన జీవి పరిరక్షణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నడుం బిగించింది. ప్రపంచవ్యాప్తంగా తీవ్రంగా అంతరించిపోతున్న జాతుల జాబితాలో ఉన్న పీకాక్ టరంటులా (గ్రాశీవఎఱశ్రీశీస్త్రవతీఖ ఎఝశ్రీశ్రీఱఝ) అనే సాలీడు పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో, అటవీ శాఖ ఈ కీలక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. నాగార్జున సాగర్ - శ్రీశైలం టైగర్ రిజర్వ్ పరిధిలోని అడవుల్లో ఈస్టర్న్ ఘాట్స్ వైల్డ్‌లైఫ్ సొసైటీ సహకారంతో ఏపీ అటవీ శాఖ ఈ సాలీడుపై పరిరక్షణ స్థితి సర్వేను ప్రారంభించింది. నీలం రంగులో మెరిసిపోయే ఈ పీకాక్ టరంటులా ప్రపంచంలో కేవలం ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు కనుమల్లోని చాలా చిన్న ప్రాంతానికి మాత్రమే పరిమితం. ఇది అత్యంత అరుదైన, ప్రత్యేకమైన జీవి కావడంతో దీనిని కాపాడుకోవడం ఎంతో కీలకం.

ఈ సర్వే ద్వారా నల్లమల అడవుల్లో ఈ సాలీళ్ళ జనాభా, విస్తరణ మరియు ఆవాసాల పరిస్థితిని అంచనా వేయనున్నారు. ఈ వివరాల ఆధారంగా వాటి భవిష్యత్తును కాపాడేందుకు పటిష్టమైన పరిరక్షణ ప్రణాళికలు రూపొందిస్తారు. కేవలం పెద్ద జంతువులే కాకుండా, ఇలాంటి అరుదైన, ప్రత్యేకమైన జీవులను కాపాడుకోవడం కూడా జీవవైవిధ్య పరిరక్షణలో ముఖ్య భాగమని అధికారులు తెలిపారు. ఈ దిశగా చేపట్టిన ఈ కార్యక్రమం ఎన్నో మంచి పనులకు నాంది పలుకుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# డిసెంబర్ నాటికి అన్ని ప్రభుత్వ సేవలూ ఆన్‌లైన్: సీఎం చంద్రబాబు

శాటిలైట్ సమాచారాన్ని ఆర్టీజీఎస్‌కు అనుసంధానించి వేగంగా స్పందించేలా చర్యలు

రాష్ట్రంలో ప్రభుత్వ శాఖలు అందించే ప్రతీ సేవను ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తిగా ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. అన్ని సేవలను 'మన మిత్ర' వాట్సప్ గవర్నెన్స్ పరిధిలోకి తీసుకువస్తే, ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే శ్రమ తప్పుతుందని ఆయన స్పష్టం చేశారు. బుధవారం నాడు అమరావతిలోని తన క్యాంపు కార్యాలయంలో రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీఎస్) పనితీరుపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా టెక్నాలజీని ప్రభుత్వ పాలనలో విరివిగా వినియోగించుకోవడంపై పలు కీలక నిర్దేశాలు చేశారు.ప్రస్తుతం 'మన మిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 1,035 సేవలను అందిస్తున్నామని, ఈ విధానం ప్రారంభమైన నాటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా 54 లక్షల మంది పౌరులు 1.78 కోట్ల సేవలను వినియోగించుకున్నారని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సేవలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఇప్పటివరకు 24 లక్షల మందికి పైగా వాట్సాప్ ద్వారా సేవలు ఎలా పొందాలో శిక్షణ ఇచ్చామని తెలిపారు. ఈ పురోగతిని అభినందించిన ముఖ్యమంత్రి, మిగిలిన అన్ని సేవలను కూడా నిర్దేశిత గడువులోగా ఆన్‌లైన్ వేదికపైకి తీసుకురావాలని స్పష్టం చేశారు.కర్నూలు జిల్లాలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న డ్రోన్ సిటీ మొదటి దశ పనులు శరవేగంగా జరుగుతున్నాయని అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. ఇప్పటికే డ్రోన్ సిటీ మాస్టర్ ప్లాన్ ఖరారైందని, ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిన 8 కంపెనీలకు భూముల కేటాయింపు ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. మే నెల రెండో వారంలో ఈ కంపెనీలు తమ నిర్మాణ పనులను ప్రారంభించనున్నాయని వివరించారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి, డ్రోన్ సిటీ మొదటి దశ పనులను ఈ ఏడాది జూలై నాటికి కచ్చితంగా పూర్తి చేయాలని గడువు విధించారు. ఇది రాష్ట్రానికి టెక్నాలజీ రంగంలో గర్వకారణంగా నిలుస్తుందని ఆకాంక్షించారు.రాష్ట్రంలో నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల వ్యవస్థ ఎంతగానో ఉపయోగపడుతోందని అధికారులు తెలిపారు. దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌లో సీసీ కెమెరాల ఏర్పాటు, వాటి పర్యవేక్షణ అత్యుత్తమంగా ఉందని, దీని ఫలితంగా నేరాలను నియంత్రించడం, నేరస్తులను గుర్తించడం, మిస్సింగ్ కేసులు, వాహనాల దొంగతనాల వంటివి వేగంగా పరిష్కారం అవుతున్నాయని వివరించారు.

Printed, Published, Edited & Owned by **PAMMI YEDUKONDALU**, Published From Door No. 2-2-14, 13th Ward, Komaravaram Road, TANUKU -534 211 West Godavari Dt., A.P.,
Printed at **SRI SATYA OFFSET PRINTERS**, Venkatrama Theater Street, **TADEPALLIGUDEM** - 534 102, West Godavari Dt., A.P. Editor : **PAMMI YEDUKONDALU**